# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

నాలుగవ పాఠము

## పరిశుద్ధాత్మ

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
దైవత్వము ........ 2
అపొస్తలుల విశ్వాస ప్రమాణము ........ 2
నిర్మాణం ........ 3
యేసు గర్భమున దాల్చబడుట ........ 4
బైబిలు సంబంధమైన ఆధారం ........ 5
నామములు ........ 6
ప్రత్యేక లక్షణములు ........ 7
కార్యము ........ 9
సూత్రములు ........ 11
పురుషపూర్తిత్వము ........ 12
ప్రత్యేక లక్షణములు ........ 13
వ్యత్యాసము ........ 17
సంబంధం ........ 19
పని ........ 22
సృజనాత్మక శక్తి ........ 22
స్వాభావిక ప్రపంచము ........ 23
ఆత్మ సంబంధమైన వరములు ........ 24
వ్యక్తిగతముగా వినూత్న పరచబడుట ........ 27
పరిశుద్ధపరచబడుట ........ 29
కృప ........ 31
సకల జనులకు వర్తించు కృప ........ 31
నిబంధన కృప ........ 32
రక్షణార్థమైన కృప ........ 34
ప్రత్యక్షత ........ 35
సాధారణ ప్రత్యక్షత ........ 36
ప్రత్యేక ప్రత్యక్షత ........ 37
వెలిగింపబడుట మరియు అంతరంగ నడిపింపు ........ 38
ముగింపు ........ 40



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఉపోద్ఘాతము

ప్రతి క్రైస్తవ సాంప్రదాయానికి ఒక ఉద్ఘాటన ఉంటున్నది. కొన్ని సాంప్రదాయాలు ఆరాధనను నొక్కివక్కాణిస్తున్నాయి. కొన్ని సిద్ధాంతమును మరియు సత్యమును ఉద్ఘాటిస్తున్నాయి. కొన్ని సామాజికపరంగా ప్రజలతో కలిసియుంటూ మంచి పనులు చేయుటను నొక్కివక్కాణిస్తున్నాయి. ఇంకొన్ని విశ్వాసుల మధ్య ఉండాల్సిన ఐక్యతను ఉద్ఘాటిస్తున్నాయి. మరి కొన్ని ఉద్రూతలూగించు క్రైస్తవ జీవితాన్ని నొక్కివక్కాణిస్తున్నాయి. ఇవన్నీ కుడా మంచి ఉద్ఘాటింపులే.

కాని వీటన్నిటికి మూలాధారమైనది, మన సమస్త ఉద్ఘాటింపులను సమైక్యపరచునది ఒక వాస్తవమున్నది, దీనిని తరచుగా అనేక మంది క్రైస్తవులు అంతగా పట్టించుకోరు. ఈ మంచి విషయాలన్నీ క్రీస్తు శరీరములో జాలువారుచుండేది ఆయన నుంచే. ఈ విషయాలలోను మరియు క్రైస్తవ విశ్వాసమునకు సంబంధించిన ఇతరమైన విషయాలన్నిటిలోను మనలను ప్రోత్సహించువాడు మరియు మనకు అధికార బలమునిచ్చువాడు ఆయనే. ఆయన మనతో కూడా ఎల్లప్పుడు ఉంటున్నాడు, రక్షణను మనకు వర్తింపజేయాలని ప్రయాసపడుతున్నాడు. మనలో ఉన్న జీవము ఆయనే. ఆయన దేవుని పరిశుద్ధాత్మ గాక మరొకరు కాదు.

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చిన పరంపరలో మనము అధ్యయనము చేస్తున్న పాఠములలో ఇది నాలుగవ పాఠం. మేము ఈ పాఠమునకు “పరిశుద్ధాత్మ” అనే శీర్షికనిచ్చాము. ఎందుకనగా మనము పరిశుద్ధాత్మ యందలి, మన త్రియేక దేవుని మూడవ పురుషమూర్తి యందలి నమ్మకమును రూఢిపరచు, విశ్వాస ప్రమాణములోని విశ్వాస విషయిక సూత్రముపై మన దృష్టిని కేంద్రీకరించనున్నాము.

పరిశుద్ధాత్మను గూర్చిన అంశమును అపొస్తలుల విశ్వాస ప్రమాణము సూటిగా ఒక్క వరుసలో సంబోధిస్తుంది:

> పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.

యేసు, పరిశుద్ధాత్మ వలన కన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు పుట్టెను అనేది, ఈ విశ్వాస ప్రమాణములో ఆయనను గూర్చిన ఇతరమైన ఒకే ఒక్క ప్రకటనయైయున్నది. మనము చూస్తున్నట్టుగా, కనీసం సవివరంగానైనా, ఈ విశ్వాస ప్రమాణము పరిశుద్ధాత్మను గూర్చి దాదాపు తక్కువగా చెప్పుతుంది. కాని అందులో ఆయన విషయమై అనేక ముఖ్యమైన సత్యములను గూర్చిన అంతర్భావములున్నాయి, ఈ సత్యములు చరిత్రయందంతటను విశ్వాసులకు కీలకమైనవైయుంటున్నవి.

పరిశుద్ధాత్మను గూర్చిన మన చర్చ మూడు భాగాలుగా ఉన్నది. మొదటిది, ఆయన దేవత్వము, దైవములోని ఆయన యొక్క సంపూర్ణ సభ్యత్వమును చెప్పుకుంటాము. రెండవది, ఆయన పురుషమూర్తిత్వము, పరిశుద్ధాత్మ నిజమైన పురుషమూర్తియై యున్నాడనియు, ఆయన కేవలము దైవికమైన ఒక శక్తి కాడనియు గుర్తిస్తాము. మూడవది, గతంలో ఆయన చేసిన కార్యములు, మరియు

ఈనాడు ఆయన చేయుచున్న కార్యములను అన్వేషిస్తాము. పరిశుద్ధాత్మ యొక్క దేవత్వముతో మొదలుపెట్టుదాము, రండి.

## దైవత్వము

పరిశుద్ధాత్మ దేవత్వమును రెండు కోణాలలో అన్వేషిద్దాము. ఒక ప్రక్క పరిశుద్ధాత్మ యొక్క దేవత్వము యందలి నమ్మకమును అపొస్తలుల విశ్వాస ప్రమాణము రూఢిపరచుచున్నదని మనము తెలుసుకుంటాము. మరొక ప్రక్క ఈ విశ్వాస ప్రమాణము యొక్క బోధకు గల బైబిలు సంబంధమైన ఆధారాలను పరిశీలిస్తాము. పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును అపొస్తలుల విశ్వాస ప్రమాణము రూఢిపరచుచున్న విధానంతో మొదలుపెట్టుదాము.

### అపొస్తలుల విశ్వాస ప్రమాణము

పరిశుద్ధాత్మ పురుషమూర్తి గూర్చి మాటలాడవలసి వచ్చినప్పుడు, సంఘము పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును ఎల్లప్పుడు రూఢిపరిచిందా లేక ఒప్పుకున్నదా అనేది, ప్రజలు తరచుగా అడుగుచుండు ప్రశ్నలలో ఒకటి. పరిశుద్ధాత్మ పురుషమూర్తిని గూర్చి నైసీయా విశ్వాస ప్రమాణము మరియు నైసీయా మహా సమావేశం పూర్తిగా స్పష్టం చేయలేదనియు, గనుక మరొక మహా సమావేశమునకు, అది ఛాల్సిడోన్ మహా సమావేశమని నేను నమ్ముతున్నాను, పిలుపు ఇవ్వబడిందనియు, కుమారునితోపాటు పరిశుద్ధాత్మ కూడా సంపూర్ణ దేవత్వముగలవానిగా ఆరాధింపబడవలెనని ఛాల్సిడోన్ మహా సమావేశం రూఢిపరచిందనియు చరిత్ర గ్రంథాలలో వ్రాయబడిన విషయాలు నిశ్చయంగా మనకు అందుబాటులో ఉన్నాయి. "అవును, పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును సంఘము ఎల్లప్పుడు ఒప్పుకొనలేదని" కొందరు మాటలాడటానికి ఇది ఆస్కారమయ్యింది. ఇది తప్పని నేను అభిప్రాయపడుతున్నాను. మహా సమావేశములు ఒక క్రొత్త సిద్ధాంతాన్ని తయారుచేయవలెనను ఉద్దేశంతో ఎన్నడును పిలువబడలేదు. విమత సిద్ధాంతములు వినబడుచుండిన సందర్భంలో, సంఘము యొక్క చారిత్రిక మరియు సాంప్రదాయిక బోధను గూర్చిన అవగాహన ఏమైయుండినదో స్పష్టపరచుటకే ఇట్టి మహా సమావేశములు ఎల్లప్పుడు పిలువబడినవి. కాబట్టి అపొస్తలుల యుగము నాటి నుంచి, అపొస్తలుల పితరులు మరియు ఆది సంఘ దేవశాస్త్ర పండితులు ప్రచురము చేసిన దాని యందంతటను, పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును గూర్చిన బోధ జాడను మనము తీయవచ్చునని నమ్మడానికి మహా సమావేశము యొక్క ప్రకటననుబట్టి మనకు చాలా మంచి హేతువున్నదని నీవు చెప్పవచ్చు.

— డా. స్టీవ్ బ్లేక్ మోర్

పరిశుద్ధాత్మ దేవుడైయున్న విషయం అపొస్తలుల విశ్వాస ప్రమాణము మొదటి నుంచి సుస్పష్టంగా ప్రకటించడంలేదని మనము అంగీకరించాలి. కాని పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును కనీసం రెండు విధాలుగా, అది అంతర్నిహితంగా రూఢిపరచుచున్నది. మొదటిది, త్రిత్వమును గూర్చిన దాని నిర్మాణము ప్రాముఖ్యమైన విధానాలలో పరిశుద్ధాత్మను తండ్రి మరియు కుమారునితో సమానం చేస్తుంది. రెండవది, పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడని, యేసు, గర్భమున దాల్చబడుటను గూర్చిన విశ్వాస ప్రమాణము యొక్క వర్ణన సూచిస్తుంది. ఈ రెండు విషయాలను మనమిప్పుడు పరిశీలనగా చూద్దాము, విశ్వాస ప్రమాణము యొక్క నిర్మాణంతోనే మొదలుపెట్టుదాము, రండి.

## నిర్మాణం

ఇదివరకటి పాఠంలో, మనము విశ్వాస ప్రమాణమును, దేవుని గూర్చిన సిద్ధాంతము యొక్క కోణం దృష్ట్యా చూచినప్పుడు, అపొస్తలుల విశ్వాస ప్రమాణము మూడు ముఖ్య విభాగములు గలదైయున్నదిగా, ప్రతి ఒక్క విభాగం "నేను నమ్ముచున్నాను" అనే మాటలతో ముగుస్తున్నదిగా దృష్టింపబడవచ్చునని మనము పేర్కొన్నామని నీవు గుర్తుకు తెచ్చుకోవచ్చు. మొదటి విభాగం తండ్రియైన దేవుని యందలి నమ్మకమును గూర్చి చెబుతుంది. రెండవ విభాగం, యేసు క్రీస్తు, తండ్రియైన దేవుని అద్వితీయ కుమారుడు, మన ప్రభువునందలి నమ్మకమును గూర్చి చెబుతుంది. మరియు మూడవ విభాగం, పరిశుద్ధాత్మ యందలి నమ్మకమును క్రోడీకరిస్తుంది, మరియు కార్యశీలకమైన ఆయన కార్యముల జాబితానిస్తుంది.

ఇదివరకటి పాఠంలో మనము చూచినట్టుగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణం కాల క్రమేపి అభివృద్ధి అయ్యింది, ఒక్క రోజులో కాదు, మరియు దాని తొలి భాషాంతరీకరణములు స్థానిక బాప్తిస్మములకు సంబంధించిన విశ్వాస ప్రామాణములైయుండినవి. ఆదికాలం నాటి ఈ విశ్వాస ప్రమాణములలో కొన్ని "నేను నమ్ముచున్నాను" అనే మాటలను యేసునకు సంబంధించిన విశ్వాస విషయిక సూత్రములకు ముందు చేర్చాయి. కాని ఇతరమైన ఇట్టి పదములు దాదాపు క్రీ.శ. 700లో ప్రమాణీకరింపబడిన విశ్వాస ప్రమాణము యొక్క భాషాంతరీకరణము వలె సామాన్యంగా ఉపయోగించాయి. కాని వీటి నిర్దిష్టమైన పదగుంభముతో నిమిత్తము లేకుండా, అభిప్రాయం మాత్రం ఒకటే అయ్యుండినది: దేవుని ముగ్గురు పురుషమూర్తుల ప్రకారం విశ్వాస ప్రమాణం విభజింపబడింది. ఈ విభజన సంఘముల చేత సార్వత్రికంగా గుర్తింపబడింది. త్రిత్వమునకు సంబంధించిన ఈ సూత్రము, ఒకే ఒక్క దేవుడున్నాడు, ఆయన ముగ్గురు పురుషమూర్తులుగా, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అను నామములుగల పురుషమూర్తులుగా వెలయుచున్నాడనే నమ్మకమును వ్యక్తము చేస్తుంది.

ఆది సంఘ పితామహుడు హిప్పోలిటస్, క్రీ.శ. 170-236లో జీవించినవాడు, ఆయన రోజులలో వాడుకలో నుండిన బాప్తిస్మములకు సంబంధించిన విశ్వాస ప్రమాణము త్రిత్వమునకు సంబంధించిన నిర్మాణమును చాలా విదితం చేసిందని వివరించాడు. ఈ విశ్వాస ప్రమాణం బహుశా ఒక స్థానిక విశ్వాస ప్రమాణంగా మొదలైయుంటుంది, కాని అది మొత్తానికి షుమారు విస్తృతంగా ఉపయోగించుకొనబడినట్టు అగుపిస్తుంది. దాని భాష చాలా వరకు ఆధునిక అపొస్తలుల విశ్వాస ప్రమాణములో ప్రయోగింపబడిన

దాని వలెనున్నది, మరియు బాప్తిస్మపు శిష్టాచారాలలో అది వాడబడిన విధానం త్రిత్వమునకు సంబంధించిన దాని బలమైన ఉద్ఘాటనను ప్రముఖంగా ప్రకటిస్తుంది.

బాప్తిస్మము పొందగోరిన వ్యక్తిని నీటిలో ముమ్మారు ముంచడం ద్వారా బాప్తిస్మము ఇవ్వబడిందని హిప్పోలిటస్ వివరించాడు. ముంచబడిన ప్రతిసారి, బాప్తిస్మము పొందుచుండినవాడు బాప్తిస్మ విశ్వాస ప్రమాణంలో త్రిత్వములోని ఒక పురుషమూర్తికి సంబంధించిన బాప్తిస్మ విభాగాన్ని రూఢిపరచాల్సియుండినది. మొదట ఆ వ్యక్తి తండ్రికి సంబంధించిన విశ్వాస విషయిక సూత్రములలోగల తన నమ్మకమును ఒప్పుకుంటాడు; అప్పుడు అతడు నీటిలో ముంచబడుతాడు. ఆ తరువాత, కుమారుని యందలి విశ్వాసమునకు సంబంధించిన విశ్వాస విషయిక సూత్రములను రూఢిపరచుకుంటాడు, ఇప్పుడు రెండవసారి ముంచబడుతాడు. చివరగా, పరిశుద్ధాత్మ యందలి విశ్వాసమునకు సంబంధించిన విశ్వాస విషయిక సూత్రములను రూఢిపరచుకుంటాడు, ఇప్పుడు మూడవసారి మరియు చివరిసారి ముంచబడుతాడు. దీని ద్వారా మరియు ఇదేవిధమైన వాడుకల ద్వారా ఆది సంఘములో, విశ్వాస ప్రమాణము యొక్క నిర్మాణమే, పరిశుద్ధాత్మతో సహా, త్రిత్వములోని ప్రతి ఒక్క పురుషమూర్తి యొక్క దేవత్వమును మరియు కార్యమును ప్రముఖంగా ప్రకటించాలనే తాత్పర్యంతో రూపొందించబడిందని మనము గమనించవచ్చు.

యేసు, గర్భమున దాల్చబడుటను గూర్చి దానిలోగల వర్ణన ద్వారా, అపొస్తలుల విశ్వాస ప్రమాణం పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును మరొక విధంగా రూఢిపరుస్తుంది.

## యేసు గర్భమున దాల్చబడుట

యేసు క్రీస్తు, దేవుని కుమారుడు, పరిశుద్ధాత్మ వలన గర్భమున ధరింపబడెను

> అని అపొస్తలుల విశ్వాస ప్రమాణము చెబుతుంది.

పరిశుద్ధాత్మ సంపూర్ణంగా దేవుడైయున్నాడని ఈ ప్రకటన సువిదితంగా ఘోషించుటలేదు, కాని ఇట్టి నమ్మకమును ఇది బహు బలముగా ధ్వనిస్తుంది. యేసు, గర్భమున దాల్చబడుటను గూర్చి చెప్పునప్పుడు, విశ్వాస ప్రమాణం, దేవదూత మరియతో మాటలాడిన ఈ మాటలు వ్రాయబడిన లూకా 1:35ను సూచిస్తుంది:

> పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును, సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును (లూకా 1:35).

ఈ వచనంలో, పరిశుద్ధాత్మ సర్వోన్నతుని శక్తితో సమానునిగా చేయబడ్డాడు. మనము ఇదే పాఠంలో అటుతరువాత చూడబోతున్నట్టు, దేవుడు మాత్రమే సర్వోన్నతుని శక్తిని కలిగియుండగలడు. గనుక, పరిశుద్ధాత్మ కార్యమునకు ఉదాహరణముగా ఈ వచనమును సూచించుట ద్వారా, అపొస్తలుల విశ్వాస ప్రమాణం పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ దేవత్వమును రూఢిపరుస్తుంది. హెబ్రీ 10:5-7లో ఈ క్రింది విధంగా వ్రాయబడియున్న మాటల చేత ఈ తుది అభిప్రాయం ధృవీకరింపబడుతుంది:

> కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు:
> "బలియు అర్పణయు నీవు కోరలేదుగాని నాకొక శరీరమును అమర్చితివి.

> పూర్ణహోమములును పాపపరిహారార్థబలులును నీకిష్టమైనవికావు. అప్పుడు నేను, గ్రంథపుచుట్టలో నన్నుగూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని" (హెబ్రీ 10:5-7).

ఇచ్చట, యేసు యొక్క మానవ శరీరము అమర్చబడుట నిర్దుష్టంగా దేవుని పనైయుండినదని మనకు తెలియజెప్పబడుతుంది. ఇటువంటి వచనముల దృష్ట్యా, యేసు, గర్భమున దాల్చబడుటను అపొస్తలుల విశ్వాస ప్రమాణము పరిశుద్ధాత్మకు ఆరోపించునప్పుడు, అది పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును రూఢిపరచవలెనని ఉద్దేశిస్తుందని చెప్పుకొనడం క్షేమకరం.

పరిశుద్ధాత్మ దేవత్వములో గల నమ్మకమును అపొస్తలుల విశ్వాస ప్రమాణము వ్యక్తము చేయుచున్న విధానమును మనము తెలుసుకున్నాము, గనుక ఇప్పుడు అది చెప్పుతున్న దానికి లేఖనాధారమేమిటో చూద్దాము.

## బైబిలు సంబంధమైన ఆధారం

ఈనాడు మనము రూఢిపరచుకొనుచున్న విశ్వాసము శతాబ్దాల తరబడి నిలకడగా రూఢిపరచుకొనబడుతుందని గుర్తించుటలో గొప్ప విలువ ఉన్నది. పరిశుద్ధాత్మ దేవత్వమును గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము బోధిస్తున్న విషయాన్ని గ్రహించుట ఎంతో సహాయకరంగా ఉండటానికి ఇదొక హేతువైయున్నది. అలా అయినప్పటికిని, లేఖనములలో నుంచే మనకు అత్యధికమైన ధైర్యము లభిస్తుంది. మనము విశ్వాస ప్రమాణమునకు లేఖనముల సారాంశంగా విలువనిస్తాము, కాని లేఖనములకు బదులుగా వాటి స్థానంలో అనుగ్రహించబడిన దానిగా మాత్రం కాదు. ఈ కారణంచేత, అపొస్తలుల విశ్వాస ప్రమాణము తెలియజెప్పుతున్న వివరాలు లేఖనములకు సంబంధించినవని నిశ్చయపరచుకొనడం మనకు ఎల్లప్పుడు ముఖ్యమే.

> పరిశుద్ధాత్మ దేవత్వమును దృవీకరించడానికి లేఖనములు మనకు సూచిస్తున్న దానిలో మనము కనీసం నాలుగు అవగాహనలను చూస్తున్నామని నేననుకుంటున్నాను. మొదటిది, పరిశుద్ధాత్మ, కొన్ని గ్రంథ పాఠములలో దేవునితో పరస్పర మార్పిడిగా వాడుకొనబడ్డాడనే వాస్తవం. దేవుడు మాత్రమే కలిగియుండు కొన్ని గుణగణాలు పరిశుద్ధాత్మకు కూడా ఆపాదించబడినవనే వాస్తవం, పరిశుద్ధాత్మ దేవత్వమునకు గల రెండవ రుజువైయున్నది. మూడవది, దేవుడు మాత్రమే చేయగల కార్యములను పరిశుద్ధాత్మ కూడా చేయుచున్నాడు. ఇక చివరిది, క్రైస్తవులు బాప్తిస్మము తీసికొను ఒకే ఒక్క నామములో — మత్తయి 28 — పరిశుద్ధాత్మ చేర్చబడియున్నాడనే విషయాన్ని మనము గమనిస్తున్నాము.
>
> — డా. కీత్ జాన్సన్

పరిశుద్ధాత్మ దేవత్వమునందు నమ్మకముంచుటకు గల బైబిలు సంబంధమైన ఆధారమును అనేక విధాలలో ప్రదర్శింపవచ్చు. కాని మన చర్చల నిమిత్తం ఆయన పిలువబడుతున్న నామములు,

ఆయన పిలువబడుతున్న గుణగణములు, ఆయన చేయు కార్యములు మరియు ఆయన సూచించు త్రిత్వమునకు సంబంధించిన సూత్రములపై మాత్రమే మన దృష్టి కేంద్రీకరిస్తాము. లేఖనములలో పరిశుద్ధాత్మకు ఆపాదింపబడు విభిన్న నామములతో మొదలుపెట్టుదాము.

## నామములు

బైబిలులో పరిశుద్ధాత్మ అనేక నామములతో పిలువబడెను. ఈ పేర్లలో కొన్ని ఆయన దేవత్వమును చాలా సూచితమైన విధానంలో సూచిస్తాయి. ఇతరమైనవి ఆయనను దేవుడని పిలుస్తూ చాలా సుస్పష్టంగా సూచిస్తాయి. ఇంకా కొన్ని ఈ రెండు అంత్యరాశుల నడుమ అఖండత్వంగా ఉన్నాయి.

"పరిశుద్ధాత్మ" అనే పేరు, బహుశా ఆయన దేవత్వము యొక్క అంతర్భావాన్ని అత్యంత సుస్పష్టమైన రీతిగా సూచిస్తున్న పేరైయుంటుంది. "పరిశుద్ధ" అనే పదం ఏవిధంగాను దేవునికి సంబంధించని సృష్టి కోణాలలో ప్రయోగింపబడవచ్చు. "పరిశుద్ధ" అనే పదం సర్వసాధారణంగా వాటికి సంబంధించిన సామాన్య ప్రతిరూపములకు విలక్షణముగా నున్న విషయాలను సూచిస్తుంది, ఎందుకనగా ఇవి దేవునికి ఒక విధంగా విశేషమైనవై యున్నవి. కాబట్టి, "పరిశుద్ధ" అనే పదం పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడని, తనంతటఅ తానుగా సూచించదు.

అలా అయినప్పటికీ, పాత నిబంధన యందంతటను, "పరిశుద్ధుడు" అని పదే పదే ప్రస్తావింపబడుతున్నది దేవుడే అనే విషయాన్ని ముఖ్యంగా గమనించాలి. ఈ విషయాన్ని మనము ఎన్నో వాక్యభాగాలలో చూడగలము, ఉదాహరణకు, 2 రాజులు 19:22, యెషయా 30:11-15, మరియు హోషేయ 11:9-12. పరిశుద్ధాత్మ అనే పేరుతో దేవునినే ప్రస్తావిస్తున్నట్టు అగుపించు ఇతర వాక్యభాగాలు ఉన్నాయి, ఉదాహరణకు, యెషయా 63:10, 11. ఇవ్విధంగా పేరుపెట్టబడటం మనము ప్రాచీనమైనదేకాని ప్రేరేపింపబడని యూదు సాహిత్యంలో కూడా చూడవచ్చు, ఉదాహరణకు, జ్ఞాన పుస్తకం 9:17. ఇట్టి పాత నిబంధన నేపథ్యంతో, "పరిశుద్ధ ఆత్మ" అనే పేరులో దేవత్వమును గూర్చిన అంతర్భావాన్ని చూడటం న్యాయసమ్మతమే.

ఇట్టి అత్యంత సూచితమైన పేర్లను మనస్సులో ఉంచుకుంటూ, పరిశుద్ధాత్మ యొక్క దేవత్వము చాలా సూచితంగాను మరియు చాలా సుస్పష్టంగాను అనే వాటికి మధ్యనున్నదన్నట్టుగా సూచించు కొన్ని పేర్లను చూద్దాము. ఈ నామములలో "ప్రభువు ఆత్మ," "దేవుని ఆత్మ," మరియు "జీవముగల దేవుని ఆత్మ" అనేవి చేరియున్నవి. ఇంకా, "యేసు ఆత్మ," "క్రీస్తు ఆత్మ," "యేసు క్రీస్తు ఆత్మ" కూడా ఉన్నాయి. "మీ తండ్రి ఆత్మ," "ఆయన కుమారుని ఆత్మ," "యేసును మృతులలో నుంచి లేపినవాని ఆత్మ" అనే పేర్లున్నాయి. మానవుడు తన సొంత ఆత్మతో ఐక్యమైయున్న విధంగానే, దేవుడు పరిశుద్ధాత్మతో ఐక్యమైయున్నాడని సూచించడం ద్వారా పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడని ఈ పేర్లన్నీ తెలియజెప్పుతున్నాయి. పౌలు ఈ సంబంధాన్ని 1 కొరింథీ 2:11లో ఈ క్రింది విధంగా రాస్తూ, సువిదితంగా ముడిపెట్టాడు:

> ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మకేగాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికి తెలియవు (1 కొరింథీ 2:11).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మన ఆత్మలు మనము మానవులనుగా పరిగణింపబడునట్లు చేయుచున్న విషయంలో భాగమైయున్నవి. వీటిలో అమానుషమైనది ఏమియు లేదు. ఇవి పూర్తిగా మానవత్వముగలవైయున్నవి. అదే విధంగా, పరిశుద్ధాత్మ పూర్తిగా దేవుడైయున్నాడు. తండ్రి మనస్సును తెలిసికొనునట్లు ఆయనను ఈ విషయమే సమర్థవంతునిగా చేస్తుంది. కాబట్టి, దేవుని మనస్సును క్రైస్తవులకు బయలుపరచు తన కార్యము ద్వారా, పరిశుద్ధాత్మ తనను తాను దేవుడుగా ప్రదర్శిస్తున్నాడు.

చివరిగా పరిశుద్ధాత్మను "దేవుడు" అనే పేరుతో చాలా సూచితంగా ప్రస్తావించు కొన్ని వాక్యభాగాలున్నాయి. అపొ 5:3-4లో వ్రాయబడిన్నట్టు, పేతురు అననీయతో చెప్పుతున్న మాటలు ఆలకించండి:

> అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను? అది నీయొద్ద నున్నపుడు నీదే గదా? అమ్మిన పిమ్మట అది నీ వశమై యుండలేదా? యెందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు? నీవు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడితివి (అపొ 5:3-4).

ఈ వాక్యభాగంలో, అననీయ పరిశుద్ధాత్మతో అబద్ధమాడాడని పేతురు మొదట చెప్పాడు. ఆ తరువాత పేతురు, అననీయ దేవునితో అబద్ధమాడాడని చెప్పడంలో గల భావమేమిటో వివరించాడు. ఇచ్చట అపొస్తలుడైన పేతురు పరిశుద్ధాత్మను మామూలుగా "దేవుడు" అని సంబోధిస్తున్నాడు.

కాబట్టి, లేఖనములలో పరిశుద్ధాత్మ పిలువబడుతున్న నామములను గూర్చి మనము యోచించుచుండగా, ఈ నామములలో చాలా వరకు ఆయన దేవత్వమును, చాలా సూచితమైనట్లున్నవి మొదలుకొని చాలా సుస్పష్టమైనవైయున్న రీతిలలో సూచిస్తున్నాయనే విషయాన్ని మనము గమనించవచ్చు.

దైవికమైన ప్రత్యేక లక్షణములను ఆయనకు ఆపాదించడం ద్వారా, బైబిలు పరిశుద్ధాత్మ దేవత్వమును ప్రదర్శిస్తున్న రెండవ విధానమైయున్నది.

## ప్రత్యేక లక్షణములు

దేవుడు వివేచింపదగు రెండు విధములైన ప్రత్యేక లక్షణములు కలిగియుండుటను గూర్చి క్రైస్తవ దేవశాస్త్ర పండితులు సాంప్రదాయికముగా చెప్పుచుండిరి: పాలుపంచుకొనబడగల ప్రత్యేక లక్షణములు మరియు పాలుపంచుకొనరాని ప్రత్యేక లక్షణములు. ఒక ప్రక్క దేవుడు సృజించిన ప్రాణులకు ఏదో ఒక విధంగా "అందజేయబడగల" లేదా వాటితో "పంచుకొనబడగల" ప్రత్యేక లక్షణములు ఆయన కలిగియున్నాడు.

ఉదాహరణకు, దేవుడు సహేతుకము అనే ప్రత్యేక లక్షణముగలవాడైయున్నాడు, దీనిని ఆయన మానవులకు అందజేయుచున్నాడు లేక మానవులతో పంచుకొనుచున్నాడు. పరిమితిగల జీవులుగా, మానవులు దేవుని సహేతుకమును పరిపూర్ణంగా అర్థంచేసుకొనరు. కాని మనము యింకను సహేతుకమైన విధానాలలో ఆలోచించగల సామర్థ్యం కలిగియున్నాము. సహజంగానే, మనము దైవికమైనవరమని దీని అర్థం కాదు. మనము విమోచనాత్మకమైన దేవుని చేత, తన సహేతుకమను ప్రత్యేక లక్షణమును కొంత మేరకు మనతో పంచుకొనినవాని చేత, సృజింపబడితిమని మాత్రమే అది

రుజువుచేస్తుంది. మనము కలిగియున్న సహేతుకమును మనము ఆయన నుంచి పొందితిమి; మనము ఆయన చేత సృజింపబడినవారమై యున్నందునుబట్టి మనము ఆయన సహేతుకమను ప్రత్యేక లక్షణమును ప్రతిబింబిస్తున్నాము.

అయన ప్రేమ, దేవుని యొక్క పంచుకొనగల మరొక ప్రత్యేక లక్షణమైయున్నది. మనము దేవునితో సహా, ఇతరుల యెడల కలిగియున్న ప్రేమ, సూటిగా దేవుడు కలిగియున్న ప్రేమ అనే ప్రత్యేక లక్షణములో నుంచి పొందబడినదని లేఖనములలోని అనేక భాగాలు మనకు బోధిస్తున్నాయి. దీనిని మనము గలతీ 5:22, ఎఫెసీ 5:1, 2 తిమోతి 1:7, మరియు 1 యోహాను 4:7-21లో చూడనగును.

అయితే దేవుడు పాలుపంచుకొనరాని ప్రత్యేక లక్షణములను కూడా కలిగియున్నాడు — అవి వాటి స్వభావమునుబట్టియే తన ప్రాణులతో పంచుకొనబడజాలని ప్రత్యేక లక్షణములైయున్నవి. ఆయన సర్వజ్ఞత్వము అనంతమైన ఆయన మేధాసంపత్తి, తెలివి మరియు జ్ఞానము; ఆయన సర్వశక్తిమత్వము అనంతమైన ఆయన శక్తి; ఆయన సర్వవ్యాపకత్వము ఒకే సమయంలో సకల స్థలములందు ఉపస్థితుడైయుండగల సమర్థత; మరియు ఆయన నిత్యత్వము చిరకాలము నిలిచియుండునది మరియు భగ్నపరచబడజాలని స్వయంభువత్వము వంటివి, అత్యంత సుపరిచితమైనవై దేవుని యొక్క పంచుకొనరాని ప్రత్యేక లక్షణములైయున్నవి. పంచుకొనరాని దేవుని ప్రత్యేక లక్షణములు ఆయనకు మాత్రమే చెందును గనుక, ఆయన, పైన పేర్కొనబడిన ప్రత్యేక లక్షణములలో ఒకటి లేదా ఎక్కువ కలిగియున్నాడని చూపించడం ద్వారా పరిశుద్ధాత్మ, దేవుడైయున్నాడని మనము రుజువు చేయవచ్చు. మనము లేఖనములను తరచి చూచినప్పుడు, వాస్తవానికి, ఆయన వీటన్నిటిని కలిగియున్నాడని మనము తెలుసుకుంటాము. పరిశుద్ధాత్మ యొక్క సర్వజ్ఞత్వమును మొదట చూద్దాము.

దేవుని మనస్సును పరిశుద్ధాత్మ పరిపూర్ణంగా ఎరుగునని లేఖనము సెలవిస్తుంది. ఈ అభిప్రాయాన్ని మనము ఎఫెసీ 1:17-19 మరియు 1 కొరింథీ 2:10, 11లో చూడగలము. సహజంగానే, దేవుని మనస్సు అనంతమైనది, దానిని పరిపూర్ణంగా తెలుసుకోడానికి అందుకు సమానమైన అనంతమైన మనస్సు అవసరమవుతుంది. దేవుని సర్వజ్ఞతగల మనస్సును గ్రహించగల సమర్థత పరిశుద్ధాత్మకు ఉండుటనుబట్టి, పరిశుద్ధాత్మ తానే సర్వజ్ఞుడైయున్నాడని రుజువుచేయుచున్నాడు. ఆయన సర్వజ్ఞుడైయున్నందునుబట్టి, ఆయన కూడా దేవుడై యుండవలెను.

పరిశుద్ధాత్మ కలిగియున్న సర్వశక్తిమత్వము ద్వారా కూడా ఆయన దేవుడైయున్నాడని రుజువవుతుంది. ఆయనకు గల శక్తి దేవుడు కలిగియున్న అపరిమితమైన శక్తియైయున్నది. పరిశుద్ధాత్మకు గల శక్తిని గూర్చి లేఖనములలోని అనేక వాక్యభాగాలు తెలియజెప్పుతున్నాయి. ఉదాహరణకు, 1 సమూ 10:6, రోమా 15:18-19, 1 కొరింథీ 12:11, మరియు 1 థెస్స 1:4-5. ఆది 1:1-3లో గ్రంథస్థం చేయబడియున్నట్టుగా, పరిశుద్ధాత్మకు దేవుని శక్తితో గల సంబంధమును ఒకసారి గమనించండి:

> ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను (ఆది. 1:1). భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను, చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను, దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను (ఆది. 1:1-3).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము ఇది వరకు పేర్కొన్నట్టుగా, దేవుని గూర్చిన పాత నిబంధన ప్రస్తావనలు సర్వసాధారణంగా త్రిత్వమంతటిని సూచిస్తాయి. కాని ప్రయోగింపబడుతున్న భాషను మరియు సందర్భమునుబట్టి, ఒక వ్యక్తి లేదా మరొక వ్యక్తిపై గల ఉద్ఘాటనను గమనించడం కూడా న్యాయసమ్మతమే. ఈ సందర్భములో, దేవుని ఆత్మగా, ఉద్ఘాటన పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమంతముపై ఉన్నది. కాబట్టి, వెలుగును సృజించు కార్యము పరిశుద్ధాత్మ చేత చేపట్టబడింది. ఈ అధ్యాయం ప్రకారం, దేవుడు సృజించిన ఇతరమైన ప్రతి విషయంలో కూడా ఇదే సంగతి నిజం. కాని పరిశుద్ధాత్మ ఇటువంటి సర్వశక్తిమత్వము కలిగియుండుటకుగాను, శూన్యములో నుంచి ఆయన ఏదో ఒక విషయమును సృజించుటకుగాను, ఆయన సంపూర్ణముగా దేవుడైయుండవలెను.

సర్వవ్యాపకత్వమనేది పరిశుద్ధాత్మ కలిగియున్న, పంచుకొనరాని మరొక ప్రత్యేక లక్షణమైయున్నది. సృష్టి క్రమములోని ప్రతి భాగంలోని, ఆకాశమంత ఎత్తు మొదలుకొని సముద్రమంత లోతు వరకు, పరిశుద్ధాత్మ ఉన్నాడని కీర్తనలు 139:7-10 వంటి వాక్యభాగములు మనకు బోధిస్తాయి.

పరిశుద్ధాత్మ, నిత్యత్వమనే ప్రత్యేక లక్షణమును సహితం కలిగియున్నాడు. హెబ్రీ 9:14 పరిశుద్ధాత్మను "నిత్యుడగు ఆత్మగా" సూచిస్తుంది, అనగా ఆయన ఎల్లప్పుడు ఉపస్థితుడైయున్నాడని అర్థం, మరియు నిరంతరము ఉపస్థితుడై యుండుటకు కొనసాగును.

పంచుకొనరాని ఈ ప్రత్యేక లక్షణముల ద్వారా, మరియు ఇటువంటివే ఇతరమైన లక్షణముల ద్వారా, పరిశుద్ధాత్మ, దేవుడైయున్నాడనే విషయాన్ని బైబిలు స్పష్టంగా సూచిస్తుంది.

### కార్యము

ఆయన చేయు నానా విధములైన కార్యములు, పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును గూర్చిన లేఖనాలలోని మూడవ రుజువు. పరిశుద్ధాత్మ చేయు కార్యములను మనము మరి ఎక్కువ లోతుగా ఇదే పాఠంలో అటుతరువాత అన్వేషిద్దాము. ఇప్పటికైతే, అవి ఆయన దేవత్వమును ఎలా ప్రదర్శిస్తున్నాయో చూడటానికి ఆయన చేయు కొన్ని కార్యములను మాత్రమే క్లుప్తంగా చూద్దాము.

> ఆయన చేయు కార్యములను అధ్యయనం చేయడం, సంబంధిత రుజువును గూర్చి లేఖనములోని కొంత భాగమైయున్నది. క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చువాడు, మనలను క్రీస్తుతో కూడా జోడించువాడు, నూతన జీవమును కలుగజేయువాడు, పునరుత్థానమును కలుగజేయువాడు, సృష్టి క్రమములో నిమగ్నమైయున్నవాడు దేవుని ఆత్మయే. ఈ కార్యములన్నియు దేవుని కార్యముల కంటె తక్కువైనవేమీ కావు. ఇవి మానవులకు వర్తించవు; ఇవి దేవదూతలకు సంబంధించిన వారికి లేదా సృజింపబడినది ఇతరమైన దేనికైనను వర్తింపబడదు. ఇవన్నీ దేవుడు తాను మాత్రమే చేయగలవైయున్నవి. దేవుడు చేసిన కార్యములనే పరిశుద్ధాత్మ చేయునని దీని ఆధారంగా మనము అర్థంచేసికొనవచ్చు, మరియు ఈ విధంగా ఇవి ఆయన వ్యక్తిగతమైనవి మాత్రమేగాక, ఆయన దేవత్వమునకును సంబంధించినవైయున్నవి.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవునికి మాత్రమే సముచితమైనవని బైబిలు సూచించు అనేక కార్యములు పరిశుద్ధాత్మ చేయును, గనుక ఇది దైవికమైన ఆయన శక్తిని మరియు గుణగణములను ప్రదర్శిస్తుంది. ఉదాహరణకు, మనము రోమా 8:11లో గమనిస్తున్నట్టుగా, ఆయన మన ఆత్మలను పునరుజ్జీవింపజేసినప్పుడు ఆయన నూతన జీవమును కలుగజేయును. ఎఫెసీ 2:18లో మనకు బోధింపబడుతున్నట్టుగా, మనము తండ్రిని ఆయన ద్వారా సమీపించగలము. రోమా 5 మొదలుకొని 8వ అధ్యాయం వరకు గల అధ్యాయాలలో మనము గమనిస్తున్నట్టుగా, ఆయన మనకు రక్షణ కలుగజేయును. రోమా 15:4 మరియు 18-19లో మనము చూస్తున్నట్టుగా, ప్రవక్తలు, సరికదా మన ప్రభువైన యేసు క్రీస్తు కూడా చేసిన అద్భుత కార్యముల వెనుక నున్నవాడు ఈయనే. పరిశుద్ధాత్మ చేయు దైవికమైన కార్యముల జాబితా దాదాపుగా అంతము లేనిదైనప్పటికిని, దృష్టాంతము నిమిత్తమై ఒకటి రెండు ప్రముఖమైన ఉదాహరణములపై మాత్రమే మన దృష్టిని కేంద్రీకరించుదాము.

మొట్టమొదటిగా, పరిశుద్ధాత్మ దేవుని వాక్యమైయున్న లేఖనముల రచయితలను ప్రేరేపించాడు. పరిశుద్ధాత్మ వాక్కు దేవుని వాక్కైయున్నదని గుర్తుంచుట ద్వారా, పరిశుద్ధాత్మయే దేవుడైయున్నాడని మనము అంగీకరిస్తున్నాము. ఈ విషయాన్ని మనము మత్తయి 10:20, యోహాను 3:33-34, అపొ 1:16, అపొ 4:31, మరియు ఎఫెసీ 6:17లో చూడనగును.

ఒక ఉదాహరణగా, 2 పేతురు 1:20-21లో పేతురు చెప్పుతున్న విషయాన్ని వినండి:

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20-21).

ఈ వాక్యభాగంలో, పరిశుద్ధాత్మతో కూడా కొనిపోబడుట అనగా దేవుని నుంచి మాటలాడుట అని పేతురు బోధిస్తున్నాడు. లేఖనము దేవుని వాక్యమైయున్నది ఎందుకనగా అది దేవుని చేత, నిర్దిష్టంగా చెప్పుకుంటే, పరిశుద్ధాత్మ చేత, దేవత్వములోని మూడవ పురుషమూర్తి చేత, ప్రేరేపింపబడింది మరియు మాటలాడబడింది.

మరొక ఉదాహరణ, ఆయన దేవుడని ఆలోచనకర్తగా పరిశుద్ధాత్మ చేసే పని రుజువుచేస్తుంది. యోహాను 14 మొదలుకొని 16వ అధ్యాయం వరకు, సత్యమును బయలుపరచుట, లోకమును పాపమును గూర్చి ఒప్పింపజేయుట, మరియు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుట వంటి పనులు చేయు ఆలోచనకర్తయని యేసు పరిశుద్ధాత్మను గూర్చి ప్రస్తావిస్తున్నాడు. ఆరంభములో అది ఎట్బెట్టుగా ఉన్నట్టు అగుపించవచ్చు, కాని ఈ పరిచర్య యేసు ఇహలోక రీత్యా తానే ఉపస్థితుడైయున్నదాని కంటే పరిశుద్ధాత్మను మరింత విలువైనవానిగా చేస్తుంది. యోహాను 16:7లో యేసు ఇలా సెలవిచ్చాడు:

> అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుటవలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు; నేను వెళ్ళినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును (యోహాను 16:7).

ఈ విషయం ఒక్క క్షణం ఆలోచించండి. యేసు తానే సెలవిచ్చిన ప్రకారంగా, మనము యేసు యొక్క తక్షణ శారీరిక సన్నిధి కలిగియుండుట కంటే పరిశుద్ధాత్మ సన్నిధి సంఘానికి ఎంతో మేలైనదవుతుంది. కాని క్రీస్తు యొక్క ఇహలోక సన్నిధి వలన ప్రాప్తించు దీవెనను సృజింపబడిన, పరిమితమైన ఒకడు ఎన్నటికిని మించజాలడు. లేదు, దేవుని కుమారుని కంటే, పరిశుద్ధాత్మయే మనకు ఎక్కువ ప్రయోజనకరమైనవాడై యుండుటకుగాను, పరిశుద్ధాత్మ తానే దేవుడై యుండవలెను.

## సూత్రములు

లేఖనము, పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును, తండ్రి మరియు కుమారుని నామముల ప్రక్కప్రక్కనే ఆయన నామము కూడా ఉన్న త్రిత్వమునకు సంబంధించిన సూత్రముల ద్వారా నిశ్చయపరచుతుంది, ఇది నాలుగవ విధం.

త్రిత్వమునకు సంబంధించిన సూత్రము, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులను సాపేక్షంగా సమానమైన ప్రాతిపదిక ప్రకారం, వారి సహకారమును ప్రదర్శించడం ద్వారా ఆదర్శప్రాయమైన విధానంలో సుస్పష్టంగా పేర్కొనుచున్న లేఖనములోని ఒక వాక్యభాగమైయున్నది. తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ సమాన భాగస్వాములైయున్నారని పేర్కొనడం ద్వారా తండ్రి మరియు కుమారుడు దైవములైయున్నట్టుగానే పరిశుద్ధాత్మ కూడా దైవమైయున్నాడని బైబిలు సూచిస్తుంది. ఈ సూత్రములను మనము రోమా 15:30-32, 1 కొరింథీ 12:4-6, 2 థెస్స 2:13, 14 మరియు అనేక ఇతర చోట్ల చూడనగును. ఈ సూత్రములలో నుంచి కేవలము రెండింటిని మాత్రమే విడమరచి చూద్దాము.

మొదటిది మత్తయి 28:19లో ఉన్నది, అచ్చట యేసు ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు:

> **మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి (మత్తయి 28:19).**

ఈ సూత్రం ప్రకారం, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తుల నామములో లేక అధికారముతో బాప్తిస్మమియ్యబడవలెనని యేసు సూచిస్తున్నట్టు గమనించగలము. దేవుని పురుషమూర్తులు కలిగియున్న సాపేక్షమైన గౌరవము మధ్య ఈ ఆజ్ఞ ఎటువంటి విచక్షణనైనను చూపించడంలేదు. దానికి బదులుగా, ఈ ముగ్గురిని కూడా అది సమానమైనవారిగా నివేదిస్తుంది.

రెండవ స్పష్టమైన ఉదాహరణ 2 కొరింథీ 13:14లో కనబడుతుంది, అచ్చట పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> **ప్రభువైన యేసు క్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండునుగాక (2 కొరింథీ 13:14).**

తన పత్రికకు ముగింపు ఆశీర్వచనముగా నున్న దీనిలో, పౌలు వీరిని ఒక చోటికి చేర్చుతున్నాడు: కుమారుడు, అనగా ప్రభువైన యేసు క్రీస్తు: తండ్రి, ఈయనను పౌలు దేవుడు అని మాత్రమే ప్రస్తావిస్తున్నాడు; మరియు పరిశుద్ధాత్మ. ఇలా ఒక్క చోటికి చేర్చడం ద్వారా, ఈ ముగ్గురు పురుషమూర్తులను ఆయన సమాన భాగస్వాములుగా నివేదిస్తున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవత్వంలో పరిశుద్ధాత్మ సమానుడైన పురుషమూర్తియైయున్నాడని ఇటువంటి సూత్రాలు సూచిస్తాయి. తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ, పాపులకు కృపను మరియు రక్షణను సమకూర్చుట, దేవుడుగా గౌరవమును మరియు ఆరాధనను స్వీకరించుట వంటి అత్యావశ్యకమైన దైవిక గుణగణాలు మరియు కార్యకలాపాలు కలిసియుండు విషయాలలో ఒకరితో మరొకరు సమానులైయున్నారని అవి ప్రదర్శిస్తాయి.

> ఒక్క దేవుడు నిత్యత్వమందంతటను ముగ్గురు పురుషమూర్తుల సంఘీభావముతో ఉపస్థితుడైయున్నాడని క్రైస్తవ త్రిత్వ సిద్ధాంతము బోధిస్తుంది. పరిశుద్ధాత్మ, దేవుడైయున్నందు వలన, మనము ఆయనకు మన మొరలు వినిపించడము మాత్రమేగాక, ఆయనను దేవునిగా గౌరవించుట, సరైనది మరియు సముచితమైనది.
>
> — డా. కీత్ జాన్సన్

మనము పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమును గూర్చి ఆలోచించాము గనుక, ఇక రెండవ అంశమును అనగా, ఆయన పురుషమూర్తిత్వమును గూర్చి అధ్యయనం చేయవచ్చు. ఈ విభాగంలో, పరిశుద్ధాత్మ కేవలము దైవికమైన శక్తి లేక బలమైయున్నాడనిగాక, నిజమైన పురుషమూర్తియై యున్నాడని ఆయనతో మనము వ్యవహరించాల్సిన అవసరమున్నదనే వాస్తవమును చూస్తాము.

## పురుషపూర్తిత్వము

సంఘ చరిత్రయందంతటను, పరిశుద్ధాత్మ, విలక్షణమైన స్వయంచైతన్యము మరియు దైవికమైన వ్యక్తిగత గుణగణాలు కలిగియున్న ఒక వ్యక్తియైయున్నాడనే విషయాన్ని ఒప్పుకొనడానికి అనేక గుంపులు నిరాకరించాయి. ఆయన కేవలం మరొక రూపంలో నున్న తండ్రియైయున్నాడని కొందరు నమ్మారు. "పరిశుద్ధ ఆత్మ" అనే నామము కేవలము దేవుని శక్తిని వర్ణించడానికి ప్రాచీన రచయితలు ప్రయోగించిన ఒక నామమైయున్నదని ఇతరులు వాదోపవాదాలు చేసారు. కాని అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క నిర్మాణ క్రమమును చూచినట్లయితే, దేవత్వము లోపల పరిశుద్ధాత్మ నిజమైన మరియు విలక్షణమైన వ్యక్తియైయున్నాడనే బైబిలు సంబంధమైన స్థానమును అది రూఢిపరుస్తుందని మనము గమనించవచ్చు. లేఖనములు స్పష్టంగా బోధిస్తున్న విషయం ఇదే, మరియు ఇది యుగయుగాలుగా క్రైస్తవ సంఘములోని ప్రతి శాఖ యొక్క దృక్పథమైయుండినది.

> క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్మ వ్యక్తిగత పదజాలములతో వర్ణింపబడియున్నాడు, కేవలము ప్రత్యేక వ్యక్తికి సంబంధించని ఒక శక్తిగా కాదు. గనుక మిగిలిన సంఘ సభ్యులంతా ఇట్టి సాక్ష్యమును అంగీకరించారు మరియు మేము కూడా దీనినే నమ్ముతున్నామన్నారు. ఈ విషయాన్ని తరువాత విశ్వాస ప్రమాణంలో

> చేర్చడానికి సంబంధించినంత మేరకు, దీనిని గూర్చిన యథార్థమైన తర్కము చేపట్టబడక మునుపు దాదాపు మూడు లేక నాలుగు వందల సంవత్సముల కాలం పట్టిందనేది నిజమే. కాని కైసరయకు చెందిన బాసిల్ దీనిని గూర్చి నాలుగవ శతాబ్దములో చర్చించినప్పుడు, ఈయన ఒక క్రొత్త సిద్ధాంతమును చేర్చలేదు, ఈయన ప్రజలందరు అదివరకే మూడు వందల సంవత్సరముల కాలం నమ్ముచుండిన దానిని కేవలం అందరి ముందుంచుతున్నాడు.
>
> — డా. పీటర్ వాల్కర్

అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఈ విషయాలను సుస్పష్టంగా వివరించడం లేదని మనము మొదటి నుంచి అంగీకరించాల్సి ఉంటుంది. కాని క్రైస్తవ్యము యొక్క కొన్ని తొలి శతాబ్దములలో జరిగిన పరిశుద్ధాత్మకు సంబంధించిన ముఖ్యమైన దేవశాస్త్ర చర్చోపచర్చలను గూర్చి మనము యోచించినప్పుడు, పరిశుద్ధాత్మ త్రిత్వములోని ఒక సభ్యుడైయున్నాడనే విషయమై విశ్వాస ప్రమాణము చేయుచున్న ధృవీకరణము కూడా ఆయన మూర్తిమత్వమును గూర్చిన అంతర్భావముగల ధృవీకరణమైయున్నదనే విషయం మనకు అర్థమవుతుంది. మిగిలిన బైబిలు సంబంధమైన క్రైస్తవ్యముతోపాటు, పరిశుద్ధాత్మను కేవలము మూర్తిమత్వములేని ఒక శక్తిగా లేదా దైవికమైన బలముగా చేయడమును అపొస్తలుల విశ్వాస ప్రమాణము తృణీకరిస్తుంది.

పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమత్వము విషయమై విశ్వాస ప్రమాణము ధృవీకరిస్తున్న లేఖనానుసారమైన ఆధారమును గూర్చి మనము యోచిస్తున్న తరుణంలో, మన చర్చ మూడు భాగాలుగా విభజింపబడుతుంది. వాటిని ఈ క్రింది అంశాలవారిగా చర్చిస్తాము. మొదటిది, పరిశుద్ధాత్మ కలిగియున్న వ్యక్తిగతమైన గుణగణాలు. రెండవది, తండ్రి మరియు కుమారుని నుంచి ఆయనకుగల వ్యక్తిగత విలక్షణము. మరియు మూడవది, ఆయన త్రిత్వములోని ఇతర సభ్యులతో వ్యక్తిగతముగా కలిగియున్న సంబంధము. పరిశుద్ధాత్మ సంపూర్ణ పురుషమూర్తియై యున్నాడను గుణగణంతో మొదలుపెట్టుదాము.

## ప్రత్యేక లక్షణములు

పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిగతమైన గుణగణాలను గూర్చి మనము చెప్పుకొనునప్పుడు, పురుషమూర్తులకు విశిష్టమైయుండి ఆయన కలిగియున్న లక్షణాలు — అనగా ఆయన కేవలము వ్యక్తిగతంకాని ఒక శక్తి కాదు కాని నిజమైన పురుషమూర్తియై యున్నట్లయితే ఆయనను గూర్చి మాత్రమే నిజమైనవైయుండు లక్షణాలు — మన మనస్సులో మొదలవుతుంటాయి.

> క్రొత్త నిబంధన తండ్రియైన దేవుని నామములు మరియు బిరుదులు, తండ్రియైన దేవుని పనులు, తండ్రియైన దేవుని గుణగణాలు, తండ్రియైన దేవుని చర్యలను గూర్చి తెలియజెప్పడమే కాదు, కాని క్రొత్త నిబంధన తండ్రి విషయంలో పేర్కొనబడిన విషయాలను కుమారునికి మరియు పరిశుద్ధాత్మకు అన్వయించుట అనేది ఎంతో ఆదేశాత్మకమైనదైయున్నట్టు నేను తెలుసుకున్నాను. అనగా,

> బైబిలులో తండ్రియైన దేవునికి ఆరోపింపబడిన వ్యక్తిగతమైన సకల స్వభావములు క్రొత్త నిబంధనలో దేవుడైన పరిశుద్ధాత్మకును ఆరోపింపబడినవని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. అట్లయినను ఇది కూడా, పరిశుద్ధాత్మ ఒక పురుషమూర్తియైయున్నాడు, ఒక శక్తి లేదా బలము కాదనే విషయాన్ని మనకు నొక్కివక్కాణిస్తుంది.
>
> — డా. జే. లిగోన్ డంకన్ III

పరిశుద్ధాత్మ, మనము ఈ పాఠంలో పట్టికగా ఇవ్వలేనన్ని మరీ ఎక్కువ వ్యక్తిగత గుణగణాలు గలవాడైయున్నాడు, గనుక ఆయన పురుషమూర్తిత్వమును నిరూపించడానికి మనము కేవలము నాలుగు ఉదాహరణములను మాత్రమే చూద్దాము. పరిశుద్ధాత్మ ఒక చిత్తమును కలిగియున్నాడని చెప్పుకొనుటతో మొదలుపెట్టుదాము. ఇది ఆయన ప్రణాళికలు రచించడానికి, కోరుకొనుటకు మరియు ఏర్పరచుకొనుటకు ప్రయోగించు మనశ్శక్తియైయున్నది. స్పష్టంగా, పేర్కొనబడిన పై పనులు చేయగల ఏ ప్రాణియైనను కేవలము ఒక శక్తి లేదా ఒక బలమై యుండజాలదు. ఆయన చిత్తమును గూర్చిన ఒక ఉదాహరణముగా, 1 కొరింథీ 12:11ను చూడుము. ఇచ్చట పౌలు ఆత్మసంబంధమైన వరములు ఇవ్వబడుటను గూర్చి చెప్పుతున్నాడు. ఆయన ఇలా వ్రాసాడు:

> అయినను వీటన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు (1 కొరింథీ 12:11).

కొందరు కొన్ని నిర్దిష్టమైన వరములు కలిగియుండవలెననియు, ఇతరులు కొన్ని ఇతర వరములు కలిగియుండవలెననియు పరిశుద్ధాత్మ ఆశిస్తున్నాడు. ప్రత్యేక వ్యక్తికి సంబంధించని శక్తులకు ప్రణాళికలుగాని కోరికలుగాని లేవు. వ్యక్తులు మాత్రమే వీటిని కలిగియుండగలరు. కాబట్టి, పరిశుద్ధాత్మ ఒక పురుషమూర్తియే అయ్యుండాలి.

పరిశుద్ధాత్మ మేధావి అనే గుణగణమును కూడా కలిగియున్నాడు, తద్వారా ఆయన ఇతరులకు బోధించగల జ్ఞానము మరియు సామర్థ్యముగలవాడై యున్నాడు. ఆయన తన మేధాశక్తిని అనేక విధాలుగా, ఉదాహరణకు 1 కొరింథీ 2:10-12లో మనము చదువున్నట్టు, దేవుని మనస్సును పరిశోధించుట మరియు తెలిసికొనుట ద్వారా, రోమా 8:27లో మనము చదువుతున్నట్టు తన సొంత మనస్సును కలిగియుండుట ద్వారా వ్యక్తం చేస్తుంటాడు. 1 కొరింథీ 12:8లో చెప్పబడినట్టు ఆయన జ్ఞానమును తెలివిని అనుగ్రహిస్తాడు. లూకా 12:12 ప్రకారం, ఆయన బోధిస్తాడు.

పరిశుద్ధాత్మ యొక్క మేధాశక్తిని గూర్చి యోహాను 14:26లో యేసు స్వయంగా ఇలా సెలవిచ్చాడు:

> ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును (యోహాను 14:26).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రత్యేక వ్యక్తికి సంబంధించని శక్తులు ఆలోచించవు, తెలిసికొనవు, బోధించవు. గనుక, మేధాశక్తి యనే గుణగణము పరిశుద్ధాత్మ ఒక పురుషమూర్తియై, వ్యక్తియైయున్నాడని నిరూపిస్తుంది.

పరిశుద్ధాత్మ, ఇతర వ్యక్తులు మరియు సంఘటనలకు ప్రతిస్పందనగా ఆయన వ్యక్తముచేయు భావోద్రేకములు, అంతరంగ అనుభూతులు మరియు ప్రభావములు గలవాడైయున్నాడు. ఆయన కలిగియున్న వ్యక్తిగత ఇతర గుణగణాలు వలెనే, ఆయన ఒక శక్తి కాదు, కాని ఒక పురుషమూర్తియై యున్నాడని ఆయనకు గల భావోద్రేకములు రుజువు చేస్తున్నాయి. ఉదాహరణకు, పరిశుద్ధాత్మ కలిగియున్న ప్రేమ రోమా 15:30-32లో పేర్కొనబడింది. 1 థెస్స 1:6లో ఆయన కలిగియున్న ఆనందం పేర్కొనబడింది. ఎఫెసీ 4:30లో పరిశుద్ధాత్మ యొక్క దుఃఖమును గూర్చి చెప్పబడుతున్న విధానాన్ని గమనించండి:

> **దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచుకుడి, విమోచన దినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు (ఎఫెసీ 4:30).**

దుఃఖము వంటి భావోద్రేకములు పరిశుద్ధాత్మ కలిగియున్నాడనే వాస్తవము ఆయన నిజమైన పురుషమూర్తియైయున్నాడని సూచిస్తుంది.

అంతమాత్రమేగాక, ప్రాతినిధ్యమని మనము చెప్పుకొను గుణగణమును పరిశుద్ధాత్మ కలిగియున్నాడు. ఆయన ఒక చిత్తము కలిగియున్నాడు, విషయాలను ఉద్దేశించుకొనగల మరియు తన సొంతగా చర్యలు చేపట్టగల సామర్థ్యముగలవాడై యున్నాడు. వ్యక్తుల ద్వారా మాత్రమే చేయబడగల అనేక కార్యములను చేయడానికి అవసరమగు సామర్థ్యమును ఇది ఆయనకు సమకూర్చింది. ఉదాహరణకు, యోహాను 15:26 మరియు రోమా 8:16లో పరిశుద్ధాత్మ సాక్ష్యమిచ్చుచున్నాడు. ఫిలిప్పీ 2:1 ప్రకారం, ఆయన మనతో సహవాసం చేస్తున్నాడు. అపొ 8:29 మరియు 13:2 ప్రకారం, ఆయన మాట్లాడతాడు మరియు ఆజ్ఞాపిస్తాడు. మరొక ఉదాహరణ, రోమా 8:26-27లో పౌలు పలుకుతున్న మాటలు వినండి:

> **. . . ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు . . . ఆయన దేవుని చిత్త ప్రకారము పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు (రోమా 8:26-27).**

పరిశుద్ధాత్మ విశ్వాసుల కొరకు ప్రార్థన చేయుననే వాస్తవము ఆయన పురుషమూర్తిత్వమునకు మరొక రుజువైయున్నది. ప్రత్యేక వ్యక్తికి సంబంధించని బలములు మరియు శక్తులు చిత్తశుద్ధితో కూడిన మూలుగులతో ప్రార్థించవు, మరియు విజ్ఞాపనములు చేయవు. వ్యక్తులు మాత్రమే ఈ విషయాలు చేయగలరు.

చార్లెస్ స్పర్జెన్, గొప్ప బాప్టిస్టు బోధకుడు, 1834 మొదలుకొని 1892 వరకు జీవించినవాడు, పరిశుద్ధాత్మ విజ్ఞాపనము అనే ప్రధానాంశముపై ప్రసంగిస్తూ, రోమా 8:26, 27 ఆధారంగా పరిశుద్ధాత్మ చేయు వ్యక్తిగతమైన విజ్ఞాపన ప్రార్థనల వలన ప్రయోజనాలను గూర్చి ప్రబోధించాడు. ఆయన బోధించినదేమనగా:

> **మనము మన శరీరము మరియు మనస్సులోని బలహీనతను భరించడానికి; మనము మన సిలువను, అది భౌతిక బాధయైనా, మానసిక క్రుంగుదలయైనా,**

ఆత్మసంబంధమైన సంఘర్షణయైనా, అపనిందలైనా, పేదరికమైనా, లేదా హింసయైనా, మనము మోయడానికి పరిశుద్ధాత్మ మనకు సహాయం చేస్తాడు. మన బలహీనతలో ఆయన మనకు సహాయం చేస్తాడు; కాబట్టి ఇంత దైవికముగా బలమైన సహాయకుడు మనకుండగా మనము పరిణామములకు భయపడవలసిన పనిలేదు. దేవుని కృప మనకు చాలును; మన బలహీనతలో ఆయన బలము పరిపూర్ణము చేయబడుతుంది.

నా అంతరంగములో ఏదో ఒకటి పని చేయుచున్నదని తెలియడం ఎంతో ప్రోత్సాహకరమైన విషయం, నాలో ఎవరో ఒకరు, నా కంటే ఎంతో శక్తిమంతమైనవారు పనిచేయుచున్నారు. కొన్ని పర్యాయాలు నేను నిస్సహాయుడనను అనుభూతి నాకు కలిగినప్పటికిని, నన్నేది బానిసనుగా చేసిననూ, అదంతా నా అనుభూతులు చెప్పుతున్నవి మాత్రమే, అది వాస్తవికం కాదు. నన్ను క్రీస్తు స్వరూపములోనికి రూపాంతరము చెందించడానికి దేవుని సర్వశక్తిమంతమైన పరిశుద్ధాత్మ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉన్నాడు-ఇదొక గొప్ప ప్రోత్సాహం. ఇది నా చిత్తమునకు ఎంతో ప్రశాంతతను కలుగజేస్తుంది ఎందుకనగా నేను ఎల్లప్పుడు జీవముగల దేవుని సన్నిధిలో ఉన్నానని, ఎల్లప్పుడు దేవుని సముఖము యెదుట జీవిస్తున్నానని ఇది అర్థమిస్తుంది. నేను నా పతనములను ఇతరుల నుంచి దాచిపెట్టినప్పటికిని, పతనములు ఉన్నాయి, రహస్య పాపమనేది ఏదీ లేదు ఎందుకనగా నేను దేవుని సన్నిధిలోనే జీవిస్తున్నాను. పరిశుద్ధాత్మ, పరిశుద్ధమైన ఆత్మయైయున్నాడు; దేవుని ఆత్మ పవిత్రమైనవాడు. నిశ్చయంగా ఒక సంఘ కాపరిగా నేను ఈ విషయాన్ని సమతుల్యంగా నిర్వహించాలని ఆశిస్తున్నాను ఎందుకనగా నేను పాపముతో పోరాడుచుండు ఇతరులకు సలహా సహాయం చేస్తుంటాను. నిరీక్షణలేనివాడవన్నట్టుగా ఉండవద్దు. పరిశుద్ధాత్మ నీ హృదయంలోను, నీ జీవితంలోను కార్యము జరిగిస్తున్నాడు గనుక నీవు పాపముతో పడుతున్న పోరాటాలలో క్రీస్తు నీకు విజయమొసగునట్లు ఆయనయందలి నమ్మకముతో నిరీక్షణగలవాడవైయుండుము. ఉదాసీనంగా ఉండవద్దు ఎందుకనగా ఈ పరిశుద్ధాత్మయే ఎల్లప్పుడు కార్యము జరిగిస్తూ నీలోను మరియు నీతోను ఉంటాడు.

— డా. డెన్నిస్ జాన్సన్

పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిగతమైన గుణగణాలు ఆయన మూర్తిమత్వమును ఎలా ప్రదర్శిస్తున్నాయో మనము నేర్చుకున్నాము గనుక, త్రిత్వములో వేరైన పురుషమూర్తిగా తండ్రి మరియు కుమారునికి భిన్నంగా ఈయన ప్రత్యేకత ఏమిటో ఆలోచించడానికి మనమిప్పుడు సిద్ధంగా ఉన్నామని అర్థం.

## వ్యత్యాసము

పరిశుద్ధాత్మకును మరియు త్రిత్వములోని మిగిలిన పురుషమూర్తులకును మధ్య గల ప్రత్యేకతను గూర్చి పూర్తిగా స్పష్టంగాలేనివి, బైబిలులో అనేక వాక్యభాగాలున్నాయని అంగీకరించడముతో మనము మొదలుపెట్టవలెను. ఉదాహరణకు, గలతీ 4:6లో పరిశుద్ధాత్మ, దేవుని కుమారుని ఆత్మగాను, మత్తయి 10:20లో తండ్రి ఆత్మగాను గుర్తింపబడుతున్నాడు. మరియు వారి ప్రత్యేకతల కంటే, వాటికి బదులుగా త్రిత్వములోని పురుషమూర్తుల మధ్యనున్న సంబంధముల విషయమైన అనుసంధానములను ప్రముఖంగా ప్రకటించు అనేక ఇతర నామములు కలవు.

ఇటువంటి వాక్యభాగాలు ఆది సంఘములో ఎన్నో చర్చోపచర్చలు జరగడానికి మూలాధారములై యుండినప్పటికిని, సన్నిహితమైన ఈ సంబంధములు మనలను ఆశ్చర్యపరచవలసిన అవసరం లేదు. ఎంతైనా, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు కేవలము ఒక్క దేవుడైయున్నారు. కాబట్టి, పరిశుద్ధాత్మను, తండ్రి మరియు కుమారుని ఆత్మగా అనుకొనడం, అదే సమయంలో పరిశుద్ధాత్మ, తండ్రి మరియు కుమారుని నుంచి పూర్తిగా ప్రత్యేకమైన పురుషమూర్తియై యున్నాడని నొక్కివక్కాణించడం సంపూర్ణ అవగాహన అవుతుంది.

వారి వ్యత్యాసములను ఉద్ఘాటించు విధానాలలో వీరు పరస్పరం ప్రభావం చూపించుకొను విషయాలను చూపించే లేఖనములలోని వాక్యభాగములను పరికించి చూడటం, పరిశుద్ధాత్మ మరియు త్రిత్వములోని ఇతర పురుషమూర్తుల మధ్య గల ప్రత్యేకతలను ప్రముఖంగా ప్రకటించడానికి ఒక మార్గమైయున్నది. ఈ ప్రత్యేకతలను చూపించేవి అనేక వాక్యభాగాలున్నాయి, కాని పరిశుద్ధాత్మ, తండ్రి మరియు కుమారుని నుంచి ప్రత్యేకమైనవాడై యున్నాడని చూపించడానికి ప్రస్తుతం మనకు రెండు వాక్యభాగాలు చాలు. మొదటిగా, యోహాను 16:7లో వ్రాయబడియున్నట్టు యేసు సెలవిచ్చిన మాటలు గమనించండి:

> **అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుటవలన మీకు ప్రయోజనకరము; నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు; నేను వెళ్ళినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును (యోహాను 16:7).**

కుమారుడు మొదట వెళ్తేనేగాని పరిశుద్ధాత్మ రాడని యేసు ఈ సందర్భములో సెలవిచ్చాడు. విదితంగా, రెండో వ్యక్తి రాక మునుపు ఒకరు వెళ్లవలసినది అని చెప్పడం ద్వారా ఆయన తనను తాను పరిశుద్ధాత్మ నుంచి ప్రత్యేకించుకుంటున్నాడు. ప్రతి ఒక్కరికి వారి వారి నియమిత పాత్ర ఉండింది, గనుక కుమారుడు తన ఇహలోక పనిని పూర్తిచేసి పరలోకమునకు ఆరోహణుడయ్యేంత వరకు, పరిశుద్ధాత్మ పాత్ర ప్రారంభం కాదు. పరిశుద్ధాత్మ, కుమారుని నుంచి ప్రత్యేకమైనవాడైయున్నాడని ఈ విషయం విదితం చేస్తుంది.

ఇదే విధంగా, తండ్రి నుంచి ఆయనను ప్రత్యేకించు పనులు పరిశుద్ధాత్మ కూడా చేస్తుంటాడు. ఉదాహరణకు, మనకు ఆలోచనకర్తగా నుండుటకు ఆయన వహించు పాత్రలో భాగంగా, పరిశుద్ధాత్మ, మన వ్యాజ్యెమును దేవుని ఎదుట వాదించడం ద్వారా మన ప్రార్థనలలో మనకు తోడ్పడుచు, మన పక్షాన వాదించు ప్రధాన న్యాయవాదియైయున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సామాన్యంగా, పరిశుద్ధాత్మ చేయాల్సిన పని క్రీస్తు పనులను అన్వయింపజేయడం. క్రీస్తు తన ప్రాణాన్ని ఇచ్చాడు, అది మనకొరకైన బల్యర్పణ. ఈ కార్యమును తీసికొని మన హృదయాలలో అన్వయింపజేయడం పరిశుద్ధాత్మ చేయాల్సిన పనైయున్నది, గనుక మనకు ఇరువురు అవసరమే. అనగా, మన హృదయాలకు అన్వయింపజేయడానికి పరిశుద్ధాత్మ లేకుండినట్లయితే, మనము చాలా మంచి రూపంలో ఉండలేమనేది నా భావం, ఎందుకనగా క్రీస్తు కార్యము, అది మనలను మన అంతరంగములో మార్చాలనేది దేవుని ఉద్దేశమైయున్నది. గనుక పరిశుద్ధాత్మ వచ్చి, పునఃసృష్టిచేసి, మనకు నూతన జన్మను అనుగ్రహిస్తాడు. పరిశుద్ధాత్మ మనలను పరిశుద్ధులనుగా, పవిత్రీకరణము చేయును, మరియు పరిశుద్ధాత్మ ఎడతెరిపిలేకుండా మన జీవితాలలో మనకు వరములను, దీవెనలను మరియు ఫలములను మున్నగువాటిని అనుగ్రహిస్తాడు, అందుచేత పరిశుద్ధాత్మ కార్యము పూర్తిగా అనివార్యమైనదైయున్నది.
>
> — డా. జాన్ ఫ్రేమ్

ఉదాహరణకు, రోమా 8:26-27లో పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మయొక్క మనస్సు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు (రోమా 8:26-27).

పరిశుద్ధాత్మ మన పక్షముగా తండ్రి యొద్ద విజ్ఞాపనము చేయుచున్నాడని పౌలు బోధించినప్పుడు, వారు ప్రత్యేకమైన పురుషమూర్తులైయున్నారని — ఒకరు విజ్ఞాపనము చేయుచున్నారు, రెండవ పురుషమూర్తి ఆ విజ్ఞాపనమును ఆలకిస్తున్నాడని — ఆయన నిరూపిస్తున్నాడు.

> పరిశుద్ధాత్మ, తండ్రి యొద్ద విజ్ఞాపనము చేయుచున్నాడు. మనము ఏమని ప్రార్థన చేయాలో మనకు తెలియనప్పుడు, పౌలు చెప్పుతున్నట్టుగా, మనము దేవుని యెదుట ఏమని మొరపెట్టుకొనవలెనో మనకు తెలియని ఆ యా విషయాలను సహితం ఉచ్చరింపగలుగునట్లు ఆయన మన హృదయముల అంతర్యములో మాటలాడుచు మన లోపల మూలుగుచుండును.
>
> — డా. జాన్ ఫ్రేమ్

ప్రార్థన చేయునప్పుడు, కుమారుని నామమున మరియు పరిశుద్ధాత్మ శక్తితో తండ్రికి మొరపెట్టుట నిర్దిష్టమైన ప్రమాణమును నిర్దేశించు నమూనాయని మనము చెప్పవచ్చు. అట్లయినను దేవుని నైతిక న్యాయవర్తనముతో రాజీపడనక్కర్లేకుండా లేదా మన ప్రార్థనలు ఏదో గాలిలో కలిసిపోయేలా తృణీకరింపబడునేమోనన్న భయం లేకుండా మనము నేరుగా పరిశుద్ధాత్మకు మొరపెట్టుటకు ఎంతో కృప మరియు స్వాతంత్ర్యముగల ఒక మార్గమును అనుసరించు సమాజంలో సభ్యులమైయున్నాము.

— డా. గ్లెన్ స్కోర్గి

క్రీ.శ. 354 మొదలుకొని 430లో జీవించినవాడు మరియు సంఘ పితరుడైన అగస్టీన్ కు తరచుగా ఆరోపింపబడుతున్న దిస్ ప్రేయర్ టు ది హోలీ స్పిరిట్, మన సొంత ప్రార్థనలకు ఆశ్చర్యకరమైన ఒక నమూనాను సమకూర్చుతుంది:

నాలో జీవాత్మను ఊదుము, ఓ పరిశుద్ధాత్మా,
అప్పుడు నా ఆలోచనలు పవిత్రమైనవగును;
నాలో కార్యము జరిగించుము, ఓ పరిశుద్ధాత్మా,
అప్పుడు నా కార్యములన్నియు, పవిత్రమైనవగును;
నా హృదయమును ఆకర్షించుము, ఓ పరిశుద్ధాత్మా,
అప్పుడు నేను పరిశుద్ధమైనవాటినిగాక మరి దేనినైనను ప్రేమించను;
నన్ను బలపరచుము, ఓ పరిశుద్ధత్మా,
అప్పుడు నేను పరిశుద్ధమైన ప్రతి విషయాన్ని ప్రతిరక్షిస్తాను;
నాకు కావలి కాయుము, ఓ పరిశుద్ధాత్మా,
అప్పుడు నేను ఎల్లప్పుడు పరిశుద్ధుడనైయుందును.

పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిగతమైన గుణగణములు, అంతమాత్రమేగాక తండ్రి మరియు కుమారుని నుంచి ఆయనను ప్రత్యేకించు లక్షణములకు సంబంధించిన ఆయన మూర్తిమత్వమును గూర్చి అధ్యయనము చేసిన మనము, త్రిత్వములోని ఇతర పురుషమూర్తులతో ఆయన కలిగియున్న సంబంధమును గూర్చి ఇప్పుడు తెలుసుకుందాము.

## సంబంధం

ఈ పాఠములన్నిటిలోను పేర్కొనబడినట్టుగా, త్రిత్వములోని పురుషమూర్తుల మధ్య గల సంబంధములు సాంప్రదాయికంగా రెండు విభిన్న దృష్టికోణాలలో వర్ణింపబడుతున్నవి. నిర్దిష్టంగా, దేవశాస్త్ర పండితులు, సత్తాశాస్త్ర త్రిత్వము మరియు మితవ్యయ సంవిధాన త్రిత్వము గూర్చి మాటలాడారు. ఈ రెండు దృష్టికోణములు ఒకే త్రిత్వమునకు — తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ —

సంబంధించినవైయున్నవి. కాని అవి ఈ ముగ్గురు పురుషమూర్తుల మధ్య గల సంబంధములను గూర్చిన విభిన్న కోణాలను నొక్కివక్కాణిస్తున్నాయి.

సత్తా శాస్త్ర త్రిత్వమును గూర్చి మనము చెప్పుకొనునప్పుడు, మన దృష్టిని దేవుని ఉనికి మరియు అస్థిత్వముపై కేంద్రీకరిస్తాము. ఈ దృష్టికోణంతో, శక్తి మరియు మహిమ విషయంలో పరిశుద్ధాత్మ, తండ్రి మరియు కుమారునితో సమానుడైయున్నాడు. దేవత్వములోని ముగ్గురు పురుషమూర్తులు కూడా అనంతమైన, నిత్యమైన మరియు మారనివారైయున్నారు. మరియు ప్రతి ఒక్కరు జ్ఞానము, అధికారము, పరిశుద్ధత, న్యాయము, మంచితనము మరియు సత్యము వంటి, అవే ప్రాముఖ్యమైన గుణగణములు కలిగియున్నారు.

మిత వ్యయ సంవిధాన త్రిత్వమును గూర్చి మనము చెప్పుకొనునప్పుడు, దేవత్వములోని పురుషమూర్తులు ఒకరి నొకరు పరస్పరం ప్రభావితం చేసికొను తీరుపై దృష్టిపెట్టుచున్నాము. ఈ దృష్టికోణం చొప్పున, దేవత్వములోని ప్రతి ఒక్కరు వేర్వేరు బాధ్యతలు, వేర్వేరు అధికారం, మరియు నియమితమైన వేర్వేరు పాత్రలు గలవారైయున్నారు. పరిశుద్ధాత్మ యొక్క అధికారం, తండ్రి మరియు కుమారుని యొక్క ఉన్నతమైన అధికారం క్రింద ఉన్నది. పరిశుద్ధాత్మ వహించాల్సిన పాత్ర ప్రాముఖ్యంగా తండ్రి మరియు కుమారుని ఆదేశాలను అమలుపరచుట మరియు వారికి మహిమ కలుగజేయుటయైయున్నది.

> దేవుడెక్కడుంటే అక్కడ పరిశుద్ధాత్మ కూడా ఉంటాడు. ఆయన ఆత్మ అనే పదజాలము ఆయన సన్నిధిని మాత్రమే కాదు, కాని ఆయన కార్యమును కూడా సూచిస్తుంది. గనుక, దేవుడు తన సృష్టితో సంబంధం కలిగియున్న విధానాన్ని నీవు గమనించునప్పుడు, పరిశుద్ధాత్మకు వేరుగా దీనిని వర్ణించడం సాధ్యం కాదు. వర్తమాన కాలంలోని మానవ చరిత్రకు పరిశుద్ధాత్మ నేతృత్వం వహిస్తున్నాడు. నిజముగా పరిశుద్ధాత్మ, దైవాధీనమైన శ్రద్ధ మరియు ప్రేమకే ప్రతినిధియై యున్నాడు.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లార్, జూ.

క్రైస్తవ దేవశాస్త్రంలో, సత్తా శాస్త్ర త్రిత్వములోను మరియు మిత వ్యయ సంవిధాన త్రిత్వములోను, పరిశుద్ధాత్మ మూడవ పురుషమూర్తిగా పరిగణింపబడుతున్నాడు.

సత్తా శాస్త్ర త్రిత్వములో ఆయన మూడవ పురుషమూర్తియై యున్నాడు ఎందుకనగా ఆయన తండ్రి చేత అనగా, మొదటి పురుషమూర్తిచేత మరియు కుమారునిచేత, అనగా రెండవ పురుషమూర్తిచేత ఊదబడ్డాడు.

పరిశుద్ధాత్మ, తండ్రి ఒక్కని చేత మాత్రమే ఊదబడ్డాడు, కుమారుని చేత కాదని సనాతనాచారమును పాటించుచుండిన ప్రాచ్య సంఘాలు బోధిస్తున్నాయని చెప్పడానికి మనము కొంత సేపు ఆగవలసి యుంటుంది. ఇట్టి బోధలలోని తేడా, క్రీ.శ. 1054లో మొదలై నేటికిని కొనసాగుతున్న ప్రాచ్య మరియు పశ్చిమ ప్రాంత సంఘాల మధ్య మత విబేధాలు ఏర్పడినందుకు గల హేతువులో భాగమయ్యింది. సహజంగానే, అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఈ వ్యాజ్యమునకు మునుపే చేకూర్చబడింది గనుక ప్రాచ్య మరియు పశ్చిమ ప్రదేశాల మధ్య నెలకొని ఉండిన ఈ అభిప్రాయబేధంతో

అది వ్యవహరించలేదు. ఈ రెండు ప్రదేశాల సంఘాలు అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ప్రకటనలనన్నింటిని రూఢిపరుస్తున్నాయి.

మిత వ్యయ సంవిధాన త్రిత్వమునకు సంబంధించినంత వరకు, పరిశుద్ధాత్మ, తండ్రి మరియు కుమారుని అధికారము క్రింద ఉండి, మూడవ స్థానంలో ఉంటున్నాడు గనుక ఆయన త్రిత్వములోని మూడవ పురుషమూర్తియై యున్నాడని చెప్పబడుతుంది. ఆయన అప్రధానుడైన క్రిందివాడై యున్నాడని లేఖనము అనేక విధాలుగా సూచిస్తుంది. ఉదాహరణకు, ఆయన తండ్రి మరియు కుమారుని చేత పంపబడ్డాడు లేదా అనుగ్రహింపబడ్డాడు. ఈ విషయాన్ని లూకా 11:13, యోహాను 14:26 మరియు యోహాను 15:26, మరియు అపొ 2:33 వంటి వాక్యభాగాలలో లేఖనము మనకు విశదపరుస్తుంది. ఆయన వచ్చినప్పుడు, ఆయన చేయవలసినదని వారు పంపిన పనులు చేయు నిమిత్తము, తండ్రి మరియు కుమారునికి పరిశుద్ధాత్మ లోబడును. ఈ వివరము యోహాను 16:13, రోమా 8:11, మరియు 1 పేతురు 1:2 ద్వారా మనకు విదితమవుతుంది.

సహజంగానే, మిత వ్యయ సంవిధాన త్రిత్వము దృష్ట్యా పరిశుద్ధాత్మ అతి తక్కువైన హోదా కలిగియుంటున్నాడని మనము చెబుతున్నప్పటికిని, ఆయన సంపూర్ణంగా దేవుడైయున్నాడనియు, సృష్టి యొక్క ప్రతి కోణంపై నిరపేక్షమైన సార్వభౌమ అధికారంగలవాడై యున్నాడనియు ఉద్ఘాటించుట ముఖ్యం. అంతమాత్రమేగాక, త్రిత్వము లోలోపల, ఒకరి అభిప్రాయాలను మరొకరు పరస్పరం గౌరవించడమనే అవగాహన ఉన్నది, ఎందుకనగా ఒకరు చేసే కార్యమునే, అందరు చేయుదురు. కాబట్టి, తండ్రికిని మరియు కుమారునికిని పరిశుద్ధాత్మ లోబడుచున్నాడంటే, ఈయన స్వతస్సిద్ధంగా ఏదో ఒక రీతిలో తక్కువవాడై యున్నాడని అర్థం కాదు — తక్కువవాడేమీ కాడు. ప్రాముఖ్యమైన దైవికములో ఆయన సంపూర్ణంగా వారితో సమానుడైయున్నాడు.

పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమత్వము క్రైస్తవ దేవశాస్త్రములో తప్పనిసరైన భాగమైయున్నది. మరియు మనము నేర్చుకున్నట్టుగా, దీనిని రూఢిపరచడానికి మనకు అనేక కారణాలున్నాయి. ఆయనను ప్రత్యేకంగా గుర్తించునవి మరియు స్వయం చైతన్యముతో కూడిన వ్యక్తిత్వముగల గుణగణాలను పరిశుద్ధాత్మ కలిగియున్నాడు. తండ్రి మరియు కుమారునితో ఆయన కలిగియున్న సంబంధములు మరియు చేపట్టు పరస్పర చర్యలు, ఆయన కేవలము ఆలోచనలేని శక్తి కాదు కాని, ఉద్రూతలూగించు పురుషమూర్తియై యున్నాడనే సందేహమునకు తావీయవు. సాంప్రదాయికమైన ఈ సిద్ధాంతములో మనము గొప్ప నమ్మకము కలిగియుండవచ్చు, వాస్తవానికి నమ్మకము కలిగియుండాలి.

పరిశుద్ధాత్మను గూర్చిన ఈ పాఠంలో, పరిశుద్ధాత్మ యొక్క దేవత్వము, మరియు ఆయన సంపూర్ణ మూర్తిమత్వమును అపొస్తలుల విశ్వాస ప్రమాణము ధృవీకరించిన విషయాన్ని మనమింత వరకు నేర్చుకున్నాము. ఇప్పుడు, మన మూడవ ప్రధానాంశమును: చరిత్రయందంతటను పరిశుద్ధాత్మ చేసిన పని మరియు నేడు సహితం చేయుచునేయున్న పనిని గూర్చి చర్చించడానికి మనము సిద్ధంగా ఉన్నాము.

# పని

> దేవుడు మనందరితో అత్యంత వ్యక్తిగతమైన విధానంలో పనులు చేస్తుంటాడని తెలిసికొనుట, పరిశుద్ధాత్మ చేయు పనులను గూర్చిన గొప్ప గ్రహింపు కలిగియుండుటలో గల ఒక ప్రయోజనమైయున్నది. ఆయన అక్కడెక్కడో కూర్చొని మీటలు నొక్కుచుండడు. ఆయన మన యొద్దకు వస్తాడు. మనతో కూడా ఎక్కువ వ్యక్తిగతమైన విధానంలో అన్యోన్యంగా మెలుగుతుంటాడు. గనుక వాస్తవానికి పరిశుద్ధాత్మ మన హృదయాలలో నివసిస్తుంటాడు. ఆయన మనతో కూడా మరియు మన కొరకు ప్రార్థిస్తుంటాడు. ఆయన మనకు పరిశుద్ధతా వరముల నొసగుచు, అనేక రీతులలో మనతో కలగజేసుకొనుచుండును. వాస్తవానికి, మన జీవితంలోని ప్రతి దశలో, పౌలు గలతీ పత్రికలో సెలవిస్తున్నట్టుగా, మనకు ఆయన క్రైస్తవ సద్గుణముల యొక్క ఫలములనిచ్చుచుండును. మనము సంఘములో పరిచర్య చేయగలుగునట్లు ఆయన మనకు అనేక వరములనిచ్చును మరియు ఇదంతా దేవుడు మనలో పరిశుద్ధాత్మ ద్వారా చేయుచున్న కార్యమైయున్నది.
>
> — డా. జాన్ ఫ్రేమ్

"పరిశుద్ధాత్మను నమ్ముచున్నానని"ధృవీకరిస్తూ, పరిశుద్ధాత్మ చేయు పనులను గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఎక్కువ విశదంగా వర్ణించనప్పటికిని, అది పరిశుద్ధాత్మ చేసే పనులను గూర్చిన అనేక అంతర్భావములను ఆదిలో కలిగియుండినది.

పరిశుద్ధాత్మ పనులను వర్ణించడానికి అనేక మార్గాలున్నాయి, కాని మనము సంబంధిత కోణాలను నాలుగింటిని మాత్రమే అన్వేషిస్తాము. మొదటిది, ఆయన సృజనాత్మక శక్తిని చూస్తాము. రెండవది, ఆయన చేసే పరిశుద్ధపరచుట యనే కార్యముపై మన దృష్టిని కేంద్రీకరిస్తాము. మూడవది, ఆయన కృప ప్రసాదించు కార్య నిర్వాహకమును గూర్చి చర్చిస్తాము. మరియు నాలుగవది, ఆయన సమకూర్చు ప్రత్యక్షతను మనము వర్ణిస్తాము. ఆయన సృజనాత్మకతతో మొదలుపెట్టుదాము.

## సృజనాత్మక శక్తి

"సృజనాత్మక శక్తి" అనే పదజాలము, క్రొత్త విషయాలను సృజించడానికిని, మరియు సృజింపబడిన దానిని నియంత్రించుటకును మరియు మార్చుటకును గల సామర్థ్యము అనేది మా భావం.

> బైబిలులోని ప్రారంభ అధ్యాయాన్ని అనగా, ఆదికాండము మొదటి అధ్యాయాన్ని నీవు చదివినప్పుడు, ఆత్మ, పరిశుద్ధాత్మ, జలములపైన అల్లాడుచున్నాడు. మనము కొలస్సి మొదటి అధ్యాయం గమనించినప్పుడు క్రీస్తు సృష్టికర్తయైయున్నాడనియు, పరిశుద్ధాత్మ ద్వారా ఆయన సృజిస్తాడనియు చదువుతాము. పునఃసృష్టిలో పరిశుద్ధాత్మ కూడా కలిసియున్నాడు. పునఃసృష్టి అనగా, మనము క్రీస్తును అంగీకరించినప్పుడు నూతన సృష్టియగుటను

> గూర్చినదని మనము భావించవచ్చు. తిరిగి జన్మింపజేయువాడు పరిశుద్ధాత్మయే. ఒకడు పరిశుద్ధాత్మ మూలముగా జన్మించితే తప్ప, వాడు దేవుని రాజ్యములో ప్రవేశింపజాలడు. అయితే పరిశుద్ధాత్మ మనలను వ్యక్తిగతముగా తిరిగి జన్మింపజేయు పనిలో మాత్రమే కాదు, కాని ఈ జగత్తునంతటిని పునఃసృజించు పనిలో నిమగ్నమైయున్నాడు. పరిశుద్ధాత్మ చేసే ఒక పని, అనగా సమస్త విషయములు నూతన సృష్టిగా చేయబడవలెనని వేచియుంటూ, సృష్టి యావత్తు తానే మూలుగుచు ప్రసవవేదన పడుచున్నదంటూ, ఈ విషయాన్ని పౌలు రోమా 8వ అధ్యాయంలో చెబుతున్నాడు.
>
> — డా. డెరెక్ డబ్ల్యు. హెచ్. థామస్

పరిశుద్ధాత్మకు గల సృజనాత్మక శక్తిని గూర్చిన మన చర్చ ఆయన కార్యకలాపములకు సంబంధించిన మూడు వేర్వేరు స్థాయిలపై దృష్టిని కేంద్రీకరిస్తుంది. మొదటిది, స్వాభావిక ప్రపంచంలోని ఆయన సృజనాత్మక పనులను గూర్చి చర్చిస్తాము. రెండవది, ఆయన సంఘమునకు అనుగ్రహించు ఆత్మ వరములను చూస్తాము. మూడవది, మానవులమైన మన ఆత్మలు మరియు హృదయములు వ్యక్తిగతంగా వినూత్నపరచబడుటలో ఆయన వహించు పాత్రను గూర్చి ఆలోచిస్తాము. స్వాభావిక ప్రపంచంలో ఆయన సృజనాత్మక శక్తి ప్రదర్శింపబడిన విధానముతో మొదలుపెట్టుదాము.

## స్వాభావిక ప్రపంచము

స్వాభావిక ప్రపంచంలో పరిశుద్ధాత్మ యొక్క సృజనాత్మక శక్తి బైబిలులోని ప్రారంభ వచనములలో మొదట చూడనగును. ఇదే పాఠంలో ఇంతకు క్రితం, ఆదికాండము మొదటి అధ్యాయం ప్రకారమైన సృష్టి క్రమములో, శూన్యములో నుంచి ఈ సృష్టి అంతటిని సృజించడానికి ఆయన దైవికమైన తన సర్వశక్తిమంతమును ప్రయోగించాడని గుర్తిస్తూ, పరిశుద్ధాత్మ వహించిన పాత్రను గూర్చి మనము నేర్చుకున్నాము. ఇదే విధమైన ఆలోచనను మనము కీర్తనలు 104:30లో చూడగలము, భూమిని మరియు దానియందలి సకల జీవులను సృజించడానికి, ఆరంభ సృష్టి క్రమములోని వారము దినములలో మాత్రమే కాదు, కాని దినదినమూ, దేవుడు తన ఆత్మను పంపినందుకు అచ్చట కీర్తనకారుడు దేవుని స్తుతించాడు. ఆ ఆలోచనను కీర్తనలు 33:6 ప్రతిధ్వనిస్తుండగా, యోబు 33:4 దీనిని నిర్దిష్టంగా వర్తింపజేస్తుంది.

ఒక ఉదాహరణగా, కీర్తనలు 104:30లోని మాటలు గమనించండి:

> నీవు నీ ఊపిరి విడువగా అవి సృజింపబడును. అట్లు నీవు భూతలములను నూతనపరచుచున్నావు (కీర్తనలు 104:30).

ఈ వచనములో, సృష్టిలోని ప్రతి ఒక్కటి ఉనికిలోనికి వచ్చు విధానమును గూర్చిన తన గ్రహింపును కీర్తనకారుడు వ్యక్తం చేసాడు. ఈయన సమస్తమును దేవుని ఆత్మకు అనగా, పరిశుద్ధాత్మకు ఆరోపించాడు.

స్వాభావిక ప్రపంచంలో పరిశుద్ధాత్మ యొక్క సృజనాత్మక శక్తి, లేఖనములలో ఆయన అధికారమిచ్చిన అనేక అద్భుత కార్యముల ద్వారా కూడా చూడనగును. ఉదాహరణకు పాత నిబంధనలో, నిర్గమ 17:6లో వ్రాయబడియున్నట్టు, బండలో నుంచి నీళ్లు తెప్పించగల సామర్ధ్యమును ఆయన మోషేకు కలుగజేసాడు. 1 రాజులు 17వ అధ్యాయంలో మనము గమనిస్తున్నట్టుగా, ఆయన విధవరాలి పిండిని మరియు నూనెను "గిన్నె నిండి పొర్లునంతగా" ఎక్కువ చేసాడు.

క్రొత్త నిబంధనలో, మత్తయి 14వ అధ్యాయం ప్రకారం ఐదు వేల మందికి, మత్తయి 15వ అధ్యాయం ప్రకారం నాలుగు వేలకు మించిన ప్రజలకు అవసరమైయుండిన ఆహారమును యేసు అధికం చేయునట్లు ఆయన యేసును సమర్ధవంతునిగా చేసాడు. మనము రోమా 8:11లో చదువుతున్నట్టుగా, ఆయన యేసును మృతులలో నుండి లేపాడు. రోమా 15:18, 19లో మనము గమనిస్తున్నట్టుగా, పౌలు చేసిన సకల మహత్కార్యములలోను, పరిచర్యలోను ఆయన పౌలునకు అధికారమిచ్చాడు.

సహజంగానే, కన్య మరియ యేసును గర్భమున దాల్చునట్లు చేసిన మీదట ఆయన శరీరధారియగుట, పరిశుద్ధాత్మ చేసిన అతి గొప్ప అద్భుతకార్యములలో ఒకటి. ప్రత్యేకించి ఈ అద్భుత కార్యము, లూకా 1:35లో వ్రాయబడినది, పరిశుద్ధాత్మ చేసినదని అపొస్తలుల విశ్వాస ప్రమాణంలో సుస్పష్టంగా పేర్కొనబడిన ఒకే ఒక్క పనైయున్నది.

నేడు సహితం, సృజించుటకును, వినూత్నపరచుటకును, మరియు సమస్త సృష్టిని దేవుడు ఉద్దేశించిన దాని అంతిమ స్థితికి తెచ్చుటకును, పరిశుద్ధాత్మ ఆశ్చర్యమును కలిగించు శక్తి కలిగియున్నాడు.

వాస్తవానికి, మానవజాతి పాపములోనికి పతనమైన ఫలితంగా ఏర్పడిన పరిణామములను ఆయన సంపూర్తిగా తలకిందులు చేసేటంత వరకు ఆయన లోకమును వినూత్నపరచు కార్యము ముగియదు. నిషేధింపబడిన మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును ఆదాము మరియు హవ్వ ఆనందముగా ఆరగించినప్పుడు, దేవుడు వారిని శపించాడని ఆదికాండము మూడవ అధ్యాయం మనకు తెలియజెప్పుతుంది. మానవులను దేవుని ఉపప్రతినిధులనుగా చేస్తూ, వారికి భూమియంతటి మీద అధికారము ఇవ్వబడింది గనుక, ఆదాము మరియు హవ్వలపై ఉచ్చరింపబడిన దేవుని శాపం, నేలతో సహా సమస్త సృష్టిజాలముపై ప్రభావం చూపింది.

ఆ నాటి నుంచి, లోకమును పునరుద్ధరించి, దానిని దాని అంతిమ దశకు తీసుకువచ్చు కార్యమును పరిశుద్ధాత్మ చేయుచునేయున్నాడు. దీని ఫలితంగా, మనము యెషయా 65:17, యెషయా 66:22, 2 పేతురు 3:13, మరియు ప్రకటన 21:1లో చదువుతున్నట్టుగా, నూతన ఆకాశము మరియు నూతన భూమి సృజింపబడును.

స్వాభావికమైన ప్రపంచంలో పరిశుద్ధాత్మ యొక్క సృజనాత్మక శక్తి ఏమైయున్నదో తెలుసుకున్నాము గనుక, సంఘమునకు ఆత్మ సంబంధమైన వరములను సమకూర్చడానికి ఆయన తన సృజనాత్మక శక్తిని ప్రయోగించు విధానమును గూర్చి తెలిసికొనడానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నామని అర్థం.

### ఆత్మసంబంధమైన వరములు

ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మనము చెప్పుకొనునప్పుడు ఈ క్రింది విషయం మన మనస్సులలో ఉంటుంది:

> సంఘమును బలముగా బలపరచు నిమిత్తమై ఒక్కొక్కరికి పరిశుద్ధాత్మ అనుగ్రహించు సహజాతీతమైన మూలముగల సామర్థ్యములు, ఆత్మ సంబంధమైన వరములైయున్నవి.

మునుపు కొరతలో ఉన్న ప్రజలకు నూతన సామర్థ్యములను ఇచ్చుట ద్వారా, లేదా ప్రస్తుతమున్న సామర్థ్యములను స్వాభావిక తలాంతుల కంటె లేదా వాటిని పొందగల వ్యక్తి యొక్క అనుభవము కంటెను అధికంగా పెంపొందించడం ద్వారా పరిశుద్ధాత్మ ఈ వరములను సృజిస్తాడు.

> క్రొత్త నిబంధనలోని ఆత్మ సంబంధమైన వరములు ప్రత్యేకమైన, సహజాతీతంగా ప్రధానం చేయబడిన విశిష్టమైన సామర్థ్యములైయున్నవి. అవి తలాంతులను మించినవై ఉన్నాయని నొక్కివక్కాణించుట ముఖ్యమని నేను భావిస్తున్నాను. ప్రతి విశ్వాసికి సహజాతీతంగా అనుగ్రహింపబడినవి. ప్రతి విశ్వాసి ఆత్మ సంబంధమైన ఒక వరమును కలిగియున్నాడు లేదా ఒకటి కంటే ఎక్కువ కలిగియుండుట కూడా సాధ్యమే.
>
> — డా. మార్క్ స్ట్రాస్

పరిశుద్ధాత్మ ఆది సంఘమునకు అనుగ్రహించిన వివిధ వరముల జాబితాలు, రోమా 12వ అధ్యాయం, 1 కొరింథీ 12వ అధ్యాయం, మరియు ఎఫెసీ 4వ అధ్యాయములో చూడగలము. ఈ వరములలో కొన్ని సహజ తలాంతులను లేదా సార్వత్రిక మానవ సామర్థ్యములను పోలినవైయుండును. ఇవి — జ్ఞానము, తెలివి, పంచిపెట్టుట, బోధించుట, ప్రోత్సహించుట, ఉదారత, నాయకత్వం, మరియు కరుణించుట, మున్నగునవి – సంఘమునకు వెలుపల నుండువారు సహితం, వారు కూడా దేవుని స్వరూపంలో సృజింపబడినందు వలన, ఎంతో కొంత మేరకు కలిగియుండగల సామర్థ్యములైయున్నవి. కాని ఆత్మసంబంధమైన ఇతర వరములు, ఉదాహరణకు స్వస్థపరచు వరము మరియు అద్భుతకార్యములను చేయు శక్తి, స్పష్టంగా ప్రత్యక్షమైన సహజాతీత మూలములు గలవైయున్నవి. ఇంకా, ప్రవచనము, నానావిధ భాషలు, భాషల అర్థము చెప్పు శక్తి, మరియు ఆత్మలను వివేచించు శక్తి వంటి ఇతర వరములు ఎక్కడో స్వాభావికమైన మరియు సహజాతీతమైన వాటికి మధ్య అఖండత్వములో ఉంటాయి.

పరిశుద్ధాత్మ తన సంఘమునకు సహజాతీతమైన వరములను ప్రసాదిస్తాడని క్రైస్తవులందరు సమ్మతిస్తారు. కాని, సర్వసాధారణమైన ఈ సమ్మతము లోపల అదే వరుస క్రమంలో ఎక్కడో ఒక చోట చోటుచేసుకొను నానా విధములైన సూక్ష్మ భేదాలున్న దృష్టికోణములున్నాయి. పరిశుద్ధాత్మ, ఆధునిక యుగంలో సహజ తలంతులను పోలిన వరములను మాత్రమే ప్రసాదిస్తాడని నమ్ముతూ, కొన్ని సంఘాలు, ఆత్మ వరదానము ఆగిపోయిందను దృక్పథం కలిగియున్నాయి. బహుశా అపొస్తలిక యుగము తరువాత, లేదా లేఖనముల ప్రామాణిక గ్రంథం ముగింపైన తరువాత, మరి విశేషమైన వరములు ఆగిపోయాయనే ఆలోచన కలదు.

ఇతర సంఘాలు, ఆత్మ వరదానము కొనసాగుచునే యున్నదను దృక్పథం కలిగి ఉన్నాయి. మనము గమనిస్తున్నట్టుగా, క్రొత్త నిబంధనలో వెల్లడింపబడిన అవే వరములను నేడు సహితం



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పరిశుద్ధాత్మ ప్రసాదిస్తున్నాడని వారు నమ్ముదురు. ఈ దృష్టికోణం లోపలే, ఏ క్రైస్తవుడైనా ఏ యే వరములను పొందగలడని ఆశింపబడవచ్చునో అనే విషయానికి సంబంధించినవి విభిన్నమైన అనేక దృష్టికోణాలున్నాయి.

మితిమీరిన ఈ రెండు హద్దుల మధ్య, నానా విధములైనవి తగుమాత్రమైన దృష్టికోణములున్నాయి. మితవాద సంఘాలు, విశేషమైన వరములను నేడు సహితం పరిశుద్ధాత్మ ఆయనకిష్టమైనపుడెల్లా అనుగ్రహించగలడని నమ్మే ఉన్ముఖతగలవైయున్నవి. కాని పరిశుద్ధాత్మ తన సంఘానికి ప్రతి విధమైన వరమును ఎల్లప్పుడు అనుగ్రహించాల్సినదేనని వారు పట్టుబట్టరు. ఆయన ఏ సమయములోనైనా, ఏ విధంగానైనా తన కార్యమును చేపట్టు స్వతంత్ర్యమును కలిగియున్నాడని ఈ సంఘాలు నొక్కివక్కాణిస్తాయి.

కాని, సంఘ శ్రేయస్సు దృష్ట్యా, పరిశుద్ధాత్మ తన వరములలో కనీసం కొన్నింటినైనా తన ప్రజలకు అనుగ్రహించుచునే యున్నాడనే నమ్మకం, ఈ దృక్పథములన్నియు ఉమ్మడి అనుభవంగా కలిగియున్న ఒక విషయమైయున్నది. ఆత్మ సంబంధమైన వరములు దేవుని శక్తియైయున్నవి, గనుక అవి ఆయన ప్రజలందరి ఉమ్మడి ప్రయోజనము నిమిత్తము ప్రయోగింపబడవలెను. అవి వ్యక్తిగతమైన కోరికలను నెరవేర్చుకొనుట కొరకు ఇవ్వబడలేదు, లేదా వ్యక్తిగత ఆత్మ సంబంధమైన జీవితమునైనా పెంపొందించుట కొరకు అనుగ్రహింపబడలేదు. విశేషంగా, సంఘము చేపట్టు పరిచర్య నిమిత్తమై దానికి అధికారమిచ్చుటకు మరియు అది క్రీస్తునందలి పరిపూర్ణతకు ఎదుగునట్లు సహాయపడుటకు అవి అనుగ్రహింపబడినవి. ఈ విషయాన్ని మనము రోమా 12:4-5, 1 కొరింథీ 12:7, మరియు ఎఫెసీ 4:17-19లో చూడవచ్చు. పౌలు 1 కొరింథీ 12:7లో ఇలా వ్రాస్తున్నాడు:

> **అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది (1 కొరింథీ 12:7).**

పౌలు ఇక్కడ సూచిస్తున్నట్టుగా, ఆత్మ సంబంధమైన వరములు సంఘము నిమిత్తమై అనుగ్రహింపబడినవి. వరములియ్యబడిన వ్యక్తులు కూడా వారి సొంత వరముల వలన ప్రయోజనము పొందవచ్చు. కాని సంఘ ప్రయోజనమే వరములియ్యబడుటలో గల ప్రాథమిక లక్ష్యము మరియు ప్రధానాంశమునై యున్నది. అవి ఆయన తన సంఘమును ఉమ్మడిగా బలపరచు నిమిత్తము పరిశుద్ధాత్మ ఉపయోగించు సృజనాత్మకమైన కార్యములైయున్నవి.

> **అవి అభివృద్ధి చెందవలెను, ఆవిష్కరింపబడవలెను మరియు సంఘము అనగా, క్రీస్తు శరీరము లోపల ఉపయోగింపబడవలెననేది, ఆత్మ సంబంధమైన వరములను గూర్చి మనకు తెలిసిన ఒక అత్యంత ప్రాముఖ్యమైన విషయమైయున్నది. ఒకరికి ఆత్మ సంబంధమైన వరములు, అతడు లేదా ఆమె మాత్రమే వాటిని ఆనందంగా అనుభవిస్తూ, వాటి వలన వ్యక్తిగతమైన ప్రయోజనము పొందునట్లు అనుగ్రహింపబడలేదు. అవి సంఘ సభ్యుల సమూహములను, విశ్వాసుల గుంపులను, అనగా యేసు క్రీస్తు సంఘమును బలపరచుటకు ఇవ్వబడినవి.**

— డా. రియాద్ ఖాస్సిస్, అనువాదము

> ఆత్మ సంబంధమైన వరములు సంఘ క్షేమాభివృద్ధి నిమిత్తమై, సంఘమును బలపరచునిమిత్తమై, క్రైస్తవ పరిచర్య చేయబడు నిమిత్తమై, ఒకరి నొకరు పురికొల్పుకొనుచు యేసు సెలవిచ్చిన మహా ఆదేశమును నెరవేర్చుటకు పరిశుద్ధాత్మ చేత మనకివ్వబడినవి. నేడు మన కాలములో ప్రాథమికంగా మన దృష్టి కేంద్రీకరింపబడియున్న విషయం, ప్రత్యేకించి అన్యభాషలు మరియు ప్రవచనముల వరదానములకు సంబంధించిన సమస్యలు, నిజముగా లేఖనములలో మనము గమనిస్తున్న ఒక అప్రధానమైన ఉద్ఘాటింపైయున్నది. మనము మన దృష్టిని ఆత్మ సంబంధమైన వరములపై క్రొత్త నిబంధన నిలుపుతున్నట్టుగా కేంద్రీకరించాలని ఆశిస్తున్నాము, అది మనకు ఆదరణనిచ్చునది, క్రొత్త నిబంధన యుగము ప్రారంభమయ్యిందని చూపించునది, పరిశుద్ధాత్మ మనలో వ్యక్తిగతముగాను, సంబంధిత సమాజంలో సామూహికంగాను చేయు కార్యమవుతుంది. అప్పుడు లోకంలో జీవించుచుండగా మన వ్యక్తిగత మరియు సామూహిక జీవితములో ఆ ఉద్ఘాటింపు మన జీవితాలలో జరుగునట్లు మనము దృష్టి సారించాలి.

— డా. స్టీఫెన్ వెల్లమ్

పరిశుద్ధాత్మ తన సృజనాత్మకమైన శక్తిని సహజ లోకంలోను మరియు సంఘములో ఆత్మ సంబంధమైన వరములను సమకూర్చుటలోను ఉపయోగించు తీరును గూర్చిన ఈ గ్రహింపుతో, ప్రతి విశ్వాసి యొక్క ఆత్మ మరియు హృదయం వ్యక్తిగతముగా వినూత్నపరచబడుటలో ఆయన శక్తి బయలుపరచబడు విధానమును ఇప్పుడు చూద్దాము.

## వ్యక్తిగతముగా వినూత్నపరచబడుట

మానవులు ఒక విధంగా, ఆత్మ సంబంధమైన మరణపు దశలో జన్మిస్తారని లేఖనము బోధిస్తుంది. రోమా 5:12-19 సూచిస్తున్నట్టుగా, ఆదాము పాపమునుబట్టి మనము దోషులమైయున్నాము, గనుక తత్ఫలితంగా మరణానికి లోనగుతున్నాము. కాబట్టి, ఇట్టి దుస్థితి నుంచి మనలను రక్షించుటకుగాను, మన ఆత్మలు దేవుని సముఖమునందు సజీవమైనవైయుండునట్లు చేయడం ద్వారా పరిశుద్ధాత్మ మనలో ఒక నూతన జీవమును సృజిస్తాడు. ఈ నూతన జీవమును గూర్చి బైబిలు, పునరుజ్జీవనము మరియు తిరిగి జన్మించుట అనే పరిభాషలో తెలియజెప్పుతుంది. తిరిగి జన్మించుటను గూర్చి మనము యోహాను 3:3-8, తీతు 3:5, 1 యోహాను 5:1-18, మరియు అనేకమైన ఇతర చోట్ల కూడా చదవవచ్చు. ఒక ఉదాహరణగా, తీతు 3:5లో పౌలు ఏమని సెలవిస్తున్నాడో ఒకసారి చూద్దాము:

. . . తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను (తీతు 3:5).

మనము తిరిగి జన్మించిన మీదట, మన ఆలోచనలు, అనుభూతులు మరియు చర్యలలో మార్పు కలుగజేయబడునట్లు, మనలను ప్రభువును ప్రేమిస్తూ ఆయనకు లోబడుచుండువారినిగా చేయుటకు, పరిశుద్ధాత్మ తన కార్యమును మనలో కొనసాగిస్తూనే ఉంటాడు. రోమా 8:1-16, 1 కొరింథీ 12:3, గలతీ 5:16-25, మరియు ఫిలిప్పీ 2:13 వంటి క్రొత్త నిబంధనలోని వాక్యభాగాలలో మనము సంబంధిత వివరాలను చూడవచ్చు. విశ్వాసుల జీవితాలలో పరిశుద్ధాత్మ కలుగజేయగల ఫలము విషయమైన పౌలు వర్ణన, బహుశా, పరిశుద్ధాత్మకుగల రూపాంతరము కలుగజేయు శక్తిని గూర్చిన సుప్రసిద్ధమైన చర్చయై యుండవచ్చు. గలతీ 5:22-23లో పౌలు ఏమి వర్ణిస్తున్నాడో గమనించండి:

అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీ 5:22-23).

మన గుణశీలములోని ఈ మార్పులన్నీ, ఆయన మనలను యేసు క్రీస్తు స్వరూపమునకు రూపాంతరము చెందించు తరుణంలో, పరిశుద్ధాత్మ యొక్క కార్యశీలకమైన, సృజనాత్మకమైన శక్తి వలన కలుగును.

సహజంగానే, అంత్య దినాన, యేసు అదివరకే కలిగియున్నటువంటి పరిపూర్ణమైన, అక్షయమగు శరీరములను మనకు అనుగ్రహించుచు, విశ్వసనీయులైన క్రైస్తవులందరి భౌతిక శరీరములను తిరిగి లేపడానికి పరిశుద్ధాత్మ తన సృజనాత్మక శక్తిని ప్రయోగిస్తాడు. ఈ విషయమై పౌలు రోమా 8:23లో తెలియజెప్పిన వివరమును గమనించండి:

ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడ, దత్త పుత్రత్వము కొరకు,అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు, మనలో మనము మూలుగుచున్నాము (రోమా 8:23).

క్రీస్తును వెంబడించువారు ఆత్మ యొక్క ప్రథమ ఫలములను పొందియున్నారని పౌలు సెలవిచ్చినప్పుడు, ఆయన తన పరిభాషను పాత నిబంధన ప్రకారమైన తొలి కోతలోని ప్రథమ ఫలములు ఆ సంవత్సరమంతటి కోతకు ప్రాతినిధ్యముగా అర్పింపబడుచుండిన అభ్యాసములో నుంచి సంగ్రహిస్తున్నాడు. అదే విధంగా, పరిశుద్ధాత్మ ప్రస్తుతము విశ్వాసులలో చేయుచున్న కార్యము, మున్ముందు కలుగనైయున్న ఇంత కంటే గొప్ప విషయము యొక్క ప్రథమ ఫలమైయున్నది. ఆయన మన శాపమును మరియు క్షయతను తీసివేసి, మౌలిక మంచి కాలపు, పాపరహిత స్థితికి మనలను పునరుద్ధరింపజేసి, మనలను సంపూర్తిగా పునఃసృజించునంత వరకు పరిశుద్ధాత్మ చేయుచుండు పని ముగియదు. ఇంత వరకు, పరిశుద్ధాత్మ మన ఆత్మకు నూతన జీవమునిచ్చాడు. కాని తుదకు ఆయన మన శరీరములను సహితం పునఃసృజించును.

పరిశుద్ధాత్మ చేయు సృజనాత్మక కార్యములను గూర్చి నేర్చుకున్న మనము, ఇప్పుడు ఆయన చేపట్టు పరిశుద్ధపరచుట అనే కార్యముపై మన మనస్సులను నిలుపుదాము.

## పరిశుద్ధపరచబడుట

పరిశుద్ధాత్మ మనలను పరిశుద్ధపరచునని మనము చెప్పుకొనునప్పుడు, మనము ప్రజలను మరియు వస్తువులను పరిశుద్ధపరచు చర్యను గూర్చి చెప్పుకొనుచున్నామని అర్థం. మనుష్యులను మరియు వస్తువులను కేవలము దేవుని ఉపయోగము నిమిత్తమే ప్రత్యేకపరచుటకు, వారిని మరియు వాటిని పవిత్రపరచుటకు, వారు మరియు అవి మరుగులేని ఆయన మహిమ యెదుట తగినవై యుండునట్లు చేయుటకు పరిశుద్ధాత్మ చేయు కార్యము ఇదే. అనేక విధాలలో, మనము దీనికి ముందు పాఠంలో నేర్చుకున్నట్టు, వినూత్నపరచబడుట అనే భావముతో ఈ అభిప్రాయము సన్నిహిత సంబంధముగలదైయున్నది.

పరిశుద్ధాత్మ యొక్క సన్నిధానము మరియు పరిచర్య ద్వారా సంఘము పరిశుద్ధమైనది లేక పరిశుద్ధపరచబడినదని బైబిలు తరచుగా చెప్పుతుంది. ఈ ఆలోచన మనకు రోమా 15:16, 1 కొరింథీ 6:11, 2 థెస్స 2:13 మరియు 1 పేతురు 1:1, 2లలో కనబడుతుంది. 1 కొరింథీ 3:16-17లో పౌలు పరిశుద్ధాత్మను గూర్చి పలుకుతున్న విధానాన్ని గమనించండి:

> మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు (1 కొరింథీ 3:16-17).

పాత నిబంధనలో, యూదుల దేవాలయము దేవుని ప్రత్యేక సన్నిధి నివసించిన ఇహలోక నివాసమైయుండినది. అది సొలొమోను 2 దిన. 6:1లో ప్రకటించినట్లు, ఈ భూమిపై ఆయనకు ఇల్లుగా ఉండినది. కాని క్రొత్త నిబంధనలో, దేవుడు యిక దేవాలయములో నివసింపలేదు. దానికి బదులుగా, సంఘమును పరిశుద్ధాత్మ నూతన దేవాలయముగా పరిశుద్ధపరచాడు. ఇదే అభిప్రాయము ఎఫెసీ 2:22లో సువిదితంగా పేర్కొనబడింది, మరియు లేఖనములోని ఇతర భాగాలలో ప్రతిధ్వనిస్తుంది.

పరిశుద్ధాత్మ విశ్వాసులలో నివసించడం ద్వారా, ఆయన వారిని వ్యక్తిగతముగా కూడా పరిశుద్ధపరచునని చెప్పబడుతుంది. పరిశుద్ధాత్మ వాస్తవముగా విశ్వాసుల హృదయాలలో నివసిస్తున్నాడని చెప్పుకొనబడుచున్న విషయంలో గల అభిప్రాయమైయున్నది. పరిశుద్ధాత్మ విశ్వాసులలో నివసిస్తున్నాడని లేఖనములోని అనేక చోట్ల పేర్కొనబడియున్నది. ఉదాహరణకు రోమా 8:9-16, 1 కొరింథీ 6:19, 2 తిమోతి 1:14, మరియు యాకోబు 4:5.

> పరిశుద్ధాత్మ విశ్వాసిలో నివసించడమనేది వానికి ప్రధాన వాస్తవమైయున్నది. దేవుడు క్రైస్తవుల అంతరంగములోనికి ప్రవేశించి వారిని క్రీస్తునందు నూతన సృష్టిగా చేసినప్పుడు, పరిశుద్ధాత్మ వారి జీవితములను తన ఆధీనము చేసుకుంటాడు. గనుక మనము ఆయనపై, మన అంతరంగములో నివసించు ఆయన శక్తిపై ఆధారపడటమనేది నిరపేక్షంగా అవశ్యకమైయున్నది, లేదంటే మనము కేవలము

> **శరీరధారులముగా మాత్రమే జీవించుచున్న వారమవుదుము. పరిశుద్ధాత్మలో నివసించుటకును మరియు మనము శరీరములో నివసించుటకును మధ్య గల తేడాను చెప్పగలిగియుండాలి, ఎందుకనగా ఆత్మలో నివసించుట వలన మనము క్రీస్తును మహిమపరచవలెనని ఆయన కోరుచున్న విధానములో మహిమపరచగలుగుటకు సమర్థవంతులమవుదుము.**
>
> — డా. కే. ఎరిక్ థోయెన్స్

పరిశుద్ధాత్మ విశ్వాసుల అంతరంగములో నివసించుట వలన అనేక ప్రయోజనకరమైన ఫలితాలున్నాయి. ఉదాహరణకు, ఆయన వారిని పాపము నుంచి పవిత్రులునుగా చేయును, మనలను దేవుని కొరకు ప్రత్యేకపరచును, మరియు మనము పరిశుద్ధాత్మ మన హృదయములు మరియు మనస్సులలో ప్రదర్శించు ప్రభావమును ఆనందముగా అనుభవిస్తూ, దాని వలన ప్రయోజనములను పొందుచుందుము. 1 కొరింథీ 6:9-11లో పై విషయమును గూర్చి పౌలు చెబుతున్న వివరమును వినండి:

> **అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? . . . మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామముననను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి (1 కొరింథీ 6:9-11).**

పరిశుద్ధాత్మ చేపట్టు పరిశుద్ధపరచబడుట అనే కార్యము ద్వారా, విశ్వాసులు ఇక మీదట అన్యాయస్థుల లెక్కలో పరిగణించబడకుండునట్లు వారు పవిత్రులుగా చేయబడి, దేవుని కొరకు ప్రత్యేకించుకొనబడుదురు.

దేవుడు తానే నీలో నివసించడమనేది ఎంత గొప్ప ప్రత్యేకతయై యుంటుందో నీవెప్పుడైనా ఒక నిమిషమాగి ఆలోచించావా? ఆయన నిన్ను నిత్యత్వమునకై ఆయనతో ఐక్యం చేయునంతగా, ఈ విశాల విశ్వమంతటిని సృజించిన సృష్టికర్త నిన్ను ప్రేమిస్తున్నాడు. ఆయన ఆమోదపుటంచులో నీవు అస్థిరంగా తూగడం లేదు. నీవు ఆయన హృదయం లోలోపల దాచబడియున్నావు. ఈ సంబంధం నిన్ను పాపమునకు విరోధంగా బలపరుస్తుంది. నీవు శోధనను ఎదిరిస్తూ, దేవునికి ప్రీతికరమగు విధానాలలో జీవించడానికి అది నీకు శక్తినిస్తుంది. నీవు పాపము చేసినప్పుడు —అది ఎంత చెడ్డదైనా — దేవుని దృష్టిలో నీవు ఇంకను అంగీకరింపబడదగినవాడవే. ఆయనతో కూడా సహవాసం చేయునట్లు, ఆయనను ఆరాధించునట్లు, మరియు సహజంగానే, ఆయన క్షమాపణ కొరకు వేడుకొని క్షమింపబడునట్లు, నీవు ఆయన సన్నిధానములోనికి ప్రవేశించడానికి యింకను తగినవాడవైయున్నావు.

ఇంతవరకు, మనము పరిశుద్ధాత్మ యొక్క సృజనాత్మక శక్తి మరియు పరిశుద్ధపరచుటకు ఆయనకు గల శక్తిని గూర్చి ఆలోచించాము. ఈ సమయంలో, ఆయన దైవికమైన కృపననుగ్రహించు నానా విధానములను గూర్చి నేర్చుకొనడానికి మనము సిద్ధంగా ఉన్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కృప

పరిశుద్ధాత్మ నిర్వహించు మూడు విధములైన కృపలను గూర్చి తెలుసుకుందాము: సకల జనులకు వర్తించు కృప, నిబంధన కృప, మరియు రక్షణార్థమైన కృప. సకల జనులకు వర్తించు కృపతో మొదలుపెట్టుదాము.

### సకల జనులకు వర్తించు కృప

సకల జనులకు సమానంగా వర్తించు కృప అనగా ఒకరి విశ్వాసముతో నిమిత్తము లేకుండా, దేవుడు సమస్త మానవుల పట్ల ప్రదర్శించు ఓర్పు మరియు ఆయన అనుగ్రహించు మేలులు. సకల జనులకు వర్తించు కృపను పరిశుద్ధాత్మ అందరికి సమానంగా అనుగ్రహించడు. విశేషంగా ఆయన తన ప్రణాళికలు మరియు కోరికల ప్రకారం అక్కడక్కడ కార్యములు చేస్తుంటాడు.

ఉదాహరణకు, పరిశుద్ధాత్మ లోకములో పాపమును నిర్బంధించు విధానములో సకల జనులకు వర్తించు కృపను చూడవచ్చు. పతనమైన అవిశ్వాసులు, పౌలు రోమా 8:1-8లో బోధిస్తున్నట్టు, పాపము చేత అదుపుచేయబడుచుందురు. వారి స్వభావమునుబట్టియే వారు దేవుని పట్ల వైరభావముగలవారైయుంటు, పాపమును ప్రేమించుదురు. కాని పౌలు రోమా 7వ మరియు 8వ అధ్యాయములో బోధిస్తున్నట్టుగా, పరిశుద్ధాత్మ లోకములోని పాపముతో యుద్ధమాడుచుండును. ఇది ఆయన విశ్వాసులను తిరిగి జన్మింపజేసిన మీదట వారిలో తన కార్యములను చేయుచుండు విధానము వంటిదే. అవిశ్వాసులకు ఆయన ఇంత గొప్ప ఆశీర్వాదమును అనుగ్రహించనప్పటికిని, వారు తాము చేయడానికి సమర్థవంతులైనంతటి గొప్ప పాపము చేయకుండునట్లు ఆయన వారిని తరచుగా నిర్బంధించుననే విషయం మాత్రం ఇంకను వాస్తవమే అయ్యున్నది.

అవిశ్వాసులు గడించు తెలివి, మరియు వారు అట్టి తెలివితో చేయగలుగుతున్న మంచి విషయాలు, లోకంలో తరచుగా కనబడుచుండు సమస్త జనులకు వర్తించు కృపను గూర్చిన మరొక కోణమైయున్నది. అవిశ్వాసులు, మిగతా మానవాళితో కూడా సంఘము మరియు సంబంధిత విశ్వాసుల ప్రయోజనము నిమిత్తము ఉపయోగించగల అనేక విలువైన సత్యములను నేర్చుకొనవచ్చు. ఒకరు ప్రయోజనకరమైనదిఏదో ఒకటి కనుగొనినప్పుడెల్లా, అట్టి తెలివి పరిశుద్ధాత్మ అనుగ్రహించు కృపాసహితమైన వరమైయున్నది.

జాన్ కేల్విన్, సుప్రసిద్ధ ప్రొటెస్టెంట్ సంస్కరణకర్త, క్రీ.శ. 1509-1564 వరకు జీవించినవాడు, పరిశుద్ధాత్మ అనుగ్రహించు సమస్త జనులకు వర్తించు వరములను గూర్చిన జ్ఞానమును క్రైస్తవ మత సంస్థలు, పుస్తకము 2, అధ్యాయం 2, విభాగములు 15 మరియు 16లో వర్ణించాడు. ఆయన ఇలా వ్రాసాడు:

> ఈ విషయాలను మనము లౌకిక రచయితల రచనలలో గమనించినప్పుడెల్లా, మానవుని మనస్సు, పతనమై దాని ఆరోగ్యవంతము నుంచి వక్రీకరింపబడినప్పటికిని, దేవుని శ్రేష్టమైన వరములతో కప్పబడి అలంకరింపబడినదని మనకు ఉపదేశించడానికి, పొగడదగిన సత్యమును గూర్చిన ఆ వెలుగు వాటిలో ప్రకాశింపనీయవలెను. మనము దేవుని ఆత్మను, సత్యమును గూర్చిన ఏకైక ఊటగాపరిగణించినట్లయితే, దేవుని ఆత్మను అగౌరవపరచగోరితే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> తప్పు, అది అగుపించినప్పుడెల్లా మనము అట్టి సత్యమును తృణీకరించము, సరికదా దానిని తిరస్కరించము . . . కాని మనకు భౌతికశాస్త్రము, అభిప్రాయంలోని సత్యాన్ని పరిశోధించే కళ, గణితం, మరియు ఇటువంటి ఇతర శాస్త్రములలో సహాయం లభించవలెననునది దేవుని చిత్తమైనట్లయితే, దైవభక్తిలేనివారు పని మరియు పరిచర్యతో, వీటి తోడ్పాటును వినియోగించుకొందాము.

## నిబంధన కృప

లేఖనములోని అనేక చోట్ల, పరిశుద్ధాత్మ అనుగ్రహించు రెండవ కృపను మనము చూడవచ్చు, అది కొన్ని పర్యాయాలు నిబంధన కృప అని పిలువబడుతుంది.

నిబంధన కృపలో దేవుని ఓర్పు మరియు ఆయన నిబంధన ప్రజలలో భాగమైయున్న ప్రతి ఒక్కరికి, వారు నిజమైన విశ్వాసులు కాకపోయినప్పటికిని, ఆయన అనుగ్రహించు ప్రయోజనాలు కలిసియున్నవి. పాత నిబంధనలో, ఇశ్రాయేలీయులు దేవుని నిబంధన ప్రజలైయుండిరి ఎందుకనగా ఇశ్రాయేలు జనాంగమంతయు దేవుడు అబ్రాహాము, మోషే మరియు దావీదుతో చేసిన ప్రత్యేక నిబంధనల ప్రకారమైన ప్రజలైయుండిరి. క్రొత్త నిబంధన ప్రకారం, కంటికి కనబడు సంఘం, వారు నిజమైన విశ్వాసులు కాకపోయినప్పటికిని సంఘముతో సంబంధముగల ప్రజల సమూహం, దేవుని నిబంధన ప్రజలైయున్నారు. దేవుని నిబంధన కృప సకల జనములకు వర్తించు కృప కంటే ఎక్కువ సమృద్ధియైనది మరియు ఓర్పుగలదైయున్నది.

ఉదాహరణకు, ప్రాచీన ఇశ్రాయేలు ప్రజలు తరచుగా దేవుని పట్ల అవిశ్వసనీయమైనవారై యుండినప్పటికిని, ఆయనకు విరోధముగా గొప్ప పాపము చేసినప్పటికిని, దేవుడు వారి పట్ల అత్యంత సహనమును మరియు కనికరమును ప్రదర్శించుచుండెను. దేవుడు ఇశ్రాయేలు ప్రజలతో చేసికొనిన నిబంధననుబట్టి, ఒక జనాంగముగా తయారైన వారిని ఆయన నాశనము చేయలేదు, కాని విశ్వసనీయమైన శేషమును ఎల్లప్పుడు పదిలపరచాడు. రోమా 11:1-5లో, పౌలు దీనిని గూర్చి స్పష్టంగా చెప్పాడు. అంతమాత్రమేగాక, దేవుని నిబంధననుబట్టి, ప్రాచీన ఇశ్రాయేలీయులలోని అవిశ్వాసులు సహితం ఆయన ఆశీర్వాదములను అనుభవించారు. బహుశా, ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశంలో నుంచి నిర్గమించడం, ఈ విషయానికి అతి గొప్ప ఉదాహరణమవుతుంది. నిర్గమ 2:23-25లో మోషే గ్రంథస్థం చేసిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

> ఆలాగున అనేక దినములు జరిగినమీదట ఐగుప్తు రాజు చనిపోయెను. ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి పనులనుబట్టి నిట్టూర్పులు విడుచుచు మొరపెట్టుచుండగా, తమ వెట్టి పనులనుబట్టి వారు పెట్టిన మొర దేవుని యొద్దకు చేరెను. కాగా దేవుడు వారి మూలుగును విని, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను; దేవుడు వారియందు లక్ష్యముంచెను (నిర్గమ 2:23-25).

దేవుడు ఇశ్రాయేలు ప్రజలను గూర్చి ఎందుకంతగా ఆందోళన చెంది వారిని కాపాడి సంరక్షించాడో గమనించండి. ఆయన వారి యెడల ఇలా ప్రవర్తించింది వారు ఆయన పట్ల విశ్వసనీయులై



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యుండినందుకు కాదు, కాని ఆయన వారి పితరులైన అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబుతో చేసిన నిబంధనబట్టియే.

నేటి సంఘం విషయంలో కూడా ఇదే విషయం వాస్తవమైయున్నది. ఉదాహరణకు, సంఘములో భాగమైయున్న ప్రతి ఒక్కరికి క్రమము తప్పక సువార్త అందజేయబడుతుంది, వారు మారుమనస్సు పొంది రక్షింపబడుటకు తరుణము కూడా ఇవ్వబడుతుంది. దేవుడు సంఘం మొత్తానికి అనుగ్రహించు సకలాశీర్వాదములను వారు పంచుకొనుచుందురు. వాస్తవానికి, మనము హెబ్రీ 6:4-6లో చూచుచున్నట్టుగా, సంఘములోని అవిశ్వాసులు సంఘమునకియ్యబడిన ఆత్మ సంబంధమైన వరముల వలన కూడా ప్రయోజనము పొందుచుందురు. అందుచేతనే సంఘంలోని అవిశ్వాసులు వారి అవిశ్వసనీయత మూలమున కృపగల పరిశుద్ధాత్మను అవమానపరచుదురని హెబ్రీ 10:29 చెబుతుంది.

> మనము సంఘారాధనలకు వెళ్లినప్పుడు, అక్కడ రక్షింపబడినవారుంటారు, రక్షింపబడనివారుంటారు. కేవలము క్రైస్తవులైనవారితో కూడా ఉండుటవలననే రక్షింపబడనివారు మేలు పొందుదురని నేను చెప్పగలను. ఇదొక మంచి విషయం. ఇట్టి పరిస్థితిని, దేవుడు ఎప్పుడు, ఏ మేలు కొరకు, ఏ విధంగా ఉపయోగించుకుంటాడో మనము ఎల్లప్పుడు చెప్పజాలము. కాని కేవలము సంఘముతో కూడా ఆరాధనలో ఉండటమే గొప్ప ఆశీర్వాదం. సకల జనులకు వర్తించు కృపను గూర్చి జాన్ కెల్విన్ చెప్పాడు; ఒకడు పశ్చాత్తాపపడక మునుపు దేవుడు చూపించు నిర్హేతుకమైన కృపను గూర్చి జాన్ వెస్లీ చెప్పాడు. కృప పనిచేయుచున్నదనుటకు, ఒకడు యేసు క్రీస్తునందలి విశ్వాసమును బుద్ధిపూర్వకంగా ఒప్పుకొనక మునుపు వాని జీవితంలో కృప పనిచేయు విధానం ఇదే. బహుశా, ఈ కార్యము రెండు ప్రధాన విధానములలో జరుగుతుందని నేననుకుంటున్నాను. మనము మన పాపములను గూర్చి ఒప్పింపబడుదుమనేది ఒక విధానం. పాపము వాస్తవమైనదని మనము తెలుసుకుంటాము, పాపము మనలను నాశనం చేస్తుందని, మరియు అది దేవుని హృదయమును కూడా బ్రద్దలుకొడుతుందని తెలుసుకుంటాము. దీనిని తెలుసుకోవడానికి, నీవు కృప ప్రాప్తించు చోట ఉండాలి. ఆ తరువాత, పాపమును గూర్చిన ఆ ఒప్పింపు మనలో పనిచేయుట ప్రారంభించినప్పుడు, కొందరు దేవశాస్త్ర పండితులు చెప్పుతున్నట్టుగా, జీవించడానికి మరొక మార్గమున్నదని, జీవించడానికి మరొక ఉత్తమమైన మార్గమున్నదని, మనము ఒప్పింపబడుదుము. కాబట్టి ప్రత్యేకించి రక్షింపబడనివాని విషయంలో, అవి సానుకూలమైనప్పుడు వారి జీవితాలలో దేవుడు పని చేస్తుంటాడని నమ్ముతూ, కేవలము జీవితమును అనుకూలంగా నుండు కోణాలలో చూడటానికి అది వారికి ఒక తరుణమవుతుందని నేను అనుకుంటున్నాను.
>
> — డా. స్టీవ్ హార్పర్

> దేవుని కటాక్షము చొప్పున, వారు సువార్త వినగల, సువార్త సత్యములను విశ్వాసుల జీవితంలో చూడగల, విశ్వాసుల సహవాసంలో యేసు క్రీస్తు సజీవుడై యున్నప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో వారు ఎదుర్కొనగల సందర్భములో, అది నిజముగా వారిని ఉంచుతుంది. కాబట్టి, దేవుని సార్వభౌమత్వము చొప్పున, బహుశా వారు వినుచుండు సువార్తకు నిర్ణయాత్మకముగా స్పందించునట్లు, వారు రక్షింపబడక మునుపు ఒకనిని సంఘ జీవితములోనికి తెచ్చుటకు అది ఆయన పనిచేయు విధానమై యుండవచ్చు.
>
> — డా. స్టీవ్ బ్లేక్ మోర్

## రక్షణార్థమైన కృప

చివరిగా, అనేకమంది దేవశాస్త్ర పండితులు రక్షణార్థమైన కృప అని పిలిచేది, పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడు మూడవ రకమైన కృపయైయున్నది.

రక్షణార్థమైన కృప అనగా క్రీస్తు యొక్క పరిపూర్ణ జీవితము, మరణము, పునరుత్థానము, ఆరోహణము మరియు ఆయనను తమ ప్రభువుగాను మరియు రక్షకునిగాను స్వీకరించినవారి నిమిత్తము మహిమలో తిరిగి వచ్చుట వలన కలుగు నిత్య ప్రయోజనముల అన్వయింపైయున్నది. రక్షణార్థమైన కృపను ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్మ నుంచి పొందును.

పరిశుద్ధాత్మ మనకు రక్షణార్థమైన కృపను అనుగ్రహించిన దాని ఫలితంగా మనకు లభించు దీవెనలు యేసు చేసిన కార్యమునుబట్టి మన కొరకు అదివరకే పదిలపరచబడియున్నవి. కాని వాటిని పరిశుద్ధాత్మ మనకు అన్వయించనంత వరకు మనము వాటి ప్రయోజనములను పొందుట మొదలుపెట్టము. పునరుజ్జీవము, అనగా మనము తిరిగి జన్మించునట్లు, పరిశుద్ధాత్మ మన ఆత్మలకు ప్రసాదించు నూతన జీవము, ఈ దీవెనల వలన కలుగు అతి స్పష్టమైన విషయమైయున్నది. యోహాను 3:5-8, రోమా 8:2-11, మరియు తీతు 3:5 వంటి వాక్యభాగాలలో మనము ఈ విషయమును చదవవచ్చు. జెకర్యా 2:10, 1 కొరింథీ 6:11, మరియు తీతు 3:5-8లో మనము గమనించుచున్నట్టు మారుమనస్సు, పాపక్షమాపణ మరియు నీతిమంతులముగా తీర్చబడుట కూడా పరిశుద్ధాత్మ మనకు అన్వయించు రక్షణార్థమైన కృపలే. 2 థెస్స 2:13 మరియు తీతు 3:5లో మనము గమనిస్తున్నట్టు, రక్షణ అంతయు ఒకే మొత్తంగా మనకు పరిశుద్ధాత్మ చేత అన్వయింపబడుతున్న విషయాన్ని క్రొత్త నిబంధన కూడా చెబుతుంది.

క్రైస్తవులు వ్యక్తిగత రక్షణను గూర్చి మాటలాడుకొనునప్పుడు, యేసు క్రీస్తు మరియు ఆయన చేసిన కార్యములకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చు ఉన్ముఖత కలిగియున్నారు. సహజంగానే, ఇది మంచిదే. కాని పరిశుద్ధాత్మ వహించు పాత్రను గుర్తించడం కూడా ముఖ్యమే.

> పరిశుద్ధాత్మ విశ్వాసిలో చేసే కార్యములను అర్థం చేసికొనడం, సాధ్యమయ్యే సంపూర్ణ క్రైస్తవ జీవితానికి సరిపోతుంది. పరిశుద్ధాత్మ మనకు ప్రేరణ కలుగజేస్తాడు, గనుక క్రీస్తు కొరకు జీవించవలెనను కోరిక మరియు శక్తి పరిశుద్ధాత్మ వలన కలుగునని తెలుసుకోడానికి ఇదొక కీలకమైన గ్రహింపవుతుంది. ఇది పరిశుద్ధాత్మ

మన కొరకు చేసే పనులను గూర్చిన, మనము దేవుని వాక్యమును అర్థం చేసుకొనగలుగునట్లు మనలను వెలిగించువాడు ఆయనే అనే సంపన్నమైన గ్రహింపులో భాగం. మనము దేవుడు మరియు దేవుని సంగతుల కొరకు తృష్ణగొనునట్లు, దేవుని ప్రజలను ప్రేమించునట్లు, దేవుని సేవించుటకు ఆశపడునట్లు, మున్నగు దేవుని విషయాలను గూర్చిన ఆత్మ సంబంధమైన ఆకలిని మనకు కలిగజేయువాడు ఆయనే. కాని పరిశుద్ధాత్మ వహించు పాత్రను గుర్తించడం కూడా ముఖ్యమే. ఈ విధంగా ఆలోచించువాని భారమును అది తీసివేస్తుంది: "భారమంతా నా భుజాల మీదే మోపబడింది, నేను ఏమి చేయాలో దేవుడు నాకు సెలవిచ్చాడు, గనుక ఇప్పుడు దానిని చేయుట నా పని, ఆజ్ఞను పాటించుట నా ఇష్టం." అవును, మనపై బాధ్యత ఉంది. దేవుడు మనకు లోబడడు, కాని ఆయన మనకు కోరికను, శక్తిని, మరియు నిశిత దృష్టిని అనుగ్రహిస్తాడని మనము అంగీకరిస్తాము. ఇదంతా ఆయన మహిమ కొరకే.

— డా. డొనాల్డ్ విట్నె

త్రిత్వములోని తండ్రి మరియు కుమారుని కంటే, మన జీవితాలలో పరిశుద్ధాత్మ ఎక్కువ కార్యశీలకమైనవాడు, మనకు క్షమాపణ, సంతోషము, మంచితనము, బలము, సమాధానము, మరియు రక్షణకు సంబంధించిన ఇతర ఆశీర్వాదములన్నియు లభించునట్లు నిశ్చయపరుస్తుంటాడు. కాబట్టి, పేర్కొనబడిన విషయాలన్నిటిని మనము సమృద్ధిగా పొందగోరుతున్నట్లయితే, మనము ఆయన అనుగ్రహించు రక్షణార్థమైన కృప కొరకు ఆయనను వేడుకొనవలెను. దీనికి మించి, ఆయన ప్రదర్శించు విశ్వసనీయత మరియు కనికరమును బట్టి మనము పరిశుద్ధాత్మను గౌరవించవలెను. ఆయన మనకనుగ్రహించు రక్షణార్థమైన కృప ఆయనను మన కృతజ్ఞత, గాఢమైన మన గౌరవము, మన ఆరాధన, మరియు మన ప్రేమకు యోగ్యుడైన దాని కంటే అధికమైనవానిగా చేయును.

మనము పరిశుద్ధాత్మ యొక్క సృజనాత్మక శక్తిని, పరిశుద్ధపరచబడుట మరియు కృపను అన్వేషించాము గనుక, ఆయన చేసే ప్రత్యక్షతా కార్యములను తెలుసుకోడానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము.

## ప్రత్యక్షత

సర్వసాధారణంగా పరిశుద్ధాత్మ, ప్రత్యక్షత, సాక్ష్యము మరియు గ్రహింపునిచ్చు త్రిత్వములోని ప్రతినిధియైన వానిగా గుర్తింపబడుతుంటాడు. ఈ వివరమును మనము యోహాను 14:26, 1 కొరింథీ 2:4, 10, ఎఫెసీ 3:5, మరియు యింకా అనేక చోట్ల చూడగలము. వాస్తవానికి, పరిశుద్ధాత్మ మరియు ప్రత్యక్షతకు మధ్య గల సంబంధం, యోహాను 14:17, యోహాను 15:26, మరియు యోహాను 16:13 వంటి వాక్యభాగాలలో పరిశుద్ధాత్మ "సత్య స్వరూపియైన ఆత్మ" అని పిలువబడుచున్నంతగా సన్నిహితమైనదైయున్నది. మరియు 1 యోహాను 5:6లో యోహాను ఇలా చెబుతున్నాడు:

ఆత్మ సత్యము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అదే విధంగా పరిశుద్ధాత్మ పాత్రను పౌలు ఎఫెసీ 1:17-19లో సంక్షిప్తంగా వర్ణిస్తూ ఇలా అంటాడు:

> జ్ఞానమును ప్రత్యక్షతయును గల ఆత్మ (ఎఫెసీ 1:17-19).

పరిశుద్ధాత్మ చేసే ప్రత్యక్షత కార్యమునకు సంబంధించిన మూడు కోణాలను గూర్చి మనము చెప్పుకుందాము. మొదట, సాధారణ ప్రత్యక్షత. రెండవది, ప్రత్యేక ప్రత్యక్షత. మరియు మూడవదిగా, వెలిగించుట మరియు అంతరంగ నడిపింపు అను వాటి మీద దృష్టి పెడదాము. సాధారణ ప్రత్యక్షతతో మొదలుపెడదాము.

## సాధారణ ప్రత్యక్షత

సాధారణ ప్రత్యక్షత అనగా: దేవుడు తన ఉనికిని, స్వభావమును, సన్నిధిని, చర్యలను, మరియు చిత్తమును సమస్త మానవాళికి తెలియజేయు నిమిత్తమై ఆయన స్వాభావికమైన లోకమును మరియు లోకములో కొనసాగుచునుండు పనులను ఉపయోగించుకొనుట అని అర్థం.

కీర్తనలు 8 మరియు 19 మరియు రోమా 1-2 వంటి చోట్ల లేఖనము సాధారణ ప్రత్యక్షతను గూర్చి తెలియజేస్తుంది. ఉదాహరణ, సాధారణ ప్రత్యక్షతను గూర్చి రోమా 1:20 ఇలా సెలవిస్తుంది:

> ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు (రోమా 1:20).

సాధారణ ప్రత్యక్షత సృష్టిలో పరిశుద్ధాత్మ యొక్క సృజనాత్మకమైన శక్తిని ప్రదర్శించు కార్యముల ద్వారా — సర్వ సృష్టి సృజింపబడిన చర్యలోనే, మరియు సృజింపబడిన సమస్తమునకు జీవనాధారమును కల్పించుటలోను — బయలుపరచబడిందని లేఖనము తరచుగా సెలవిస్తుంది. ఈ కార్యములన్నియు పరిశుద్ధాత్మ యొక్క చిత్తము మరియు గుణశీలము ప్రకారము జరుగును. గనుక, ఇట్టి కార్యములలో ఆయన హస్తము వహించిన పాత్రను మనము గుర్తించునప్పుడు, అవి ఆయన స్వభావము మరియు తాత్పర్యముల గూర్చి మనకు బోధిస్తాయి.

> సాధారణ ప్రత్యక్షతలో పరిశుద్ధాత్మ చేపట్టిన పాత్ర బహు గణనీయమైనది మరియు ప్రాధాన్యమైనది ఎందుకనగా, సహజంగానే, ఆయన సృష్టికి కారకుడైయున్నాడు. దేవుని నియమములను, మనము కొన్ని పర్యాయాలు "స్వాభావికమైన నియమములు" అని పిలుచుకొనువాటిని యింకను స్థిరపరచుటలో జోక్యము కలుగజేసుకొనుచున్నది ఆయనే. ఇది ఎటువంటి విచక్షణయైనను లేకుండా పరిశుద్ధాత్మ సమస్త జనులకు బయలుపరచు ఒక ప్రత్యక్షత. సహజంగానే, మనము కొన్ని పర్యాయాలు దేనినైతే "ప్రత్యేక ప్రత్యక్షత" అని చెప్పుకుంటామో అనగా, ఆయన మన హృదయాంతరంగములో చేయు కార్యమును బట్టి దేనిద్వారానైతే మనము యేసును ప్రభువుగాను మరియు రక్షకునిగాను తెలుసుకుంటామో, దానికి ఇది భిన్నమైనది. కాని సాధారణ ప్రత్యక్షత దేవుడు సృజించిన సకల ప్రాణులకు అందుబాటులో ఉన్నది.

— డా. సైమన్ వైబర్ట్

> ఆకాశములు దేవుని మహిమను వివరిస్తున్నాయని దేవుడు సెలవిస్తున్నాడు. కాబట్టి మనము ఎక్కడ చూచినా దేవుని శక్తి, ఆయన జ్ఞానము, ఆయన మంచితనము, సృష్టిలో మన చుట్టూ కనిపిస్తుంది. దేవుని ఈ ప్రత్యక్షతలను పరిశుద్ధాత్మ తన కైవశం చేసికొని, మనము మన సృష్టికర్తయైన దేవునితో అంగీకారము కుదుర్చుకొనునట్లు, వాటిని మన యొద్దకు శక్తిమంతమైన విధానాలలో తెచ్చును.

— డా. కే. ఎరిక్ థోయెన్స్

## ప్రత్యేక ప్రత్యక్షత

పరిశుద్ధాత్మ, లోకమునకు సాధారణ ప్రత్యక్షతను మాత్రమే కాదు, కాని ప్రత్యేక ప్రత్యక్షతను కూడా ముఖ్యముగా సంఘమునకు సమకూర్చును.

ప్రత్యేక ప్రత్యక్షత అనగా: దేవుడు తన ఉనికిని, స్వభావమును, సన్నిధానమును, చర్యలను మరియు చిత్తమును పరిమితమైన మానవాళికి తెలియజేయుటకు ఆయన కలగజేసుకొను సూటియైన జోక్యము, లేక ఆయన తన వార్తాహరులను ఉపయోగించుకొనుటయైయున్నది.

లేఖనము, ప్రవచనము, స్వప్నములు, దర్శనములు, దేవదూతల సందర్శనముల రూపంలోను, మరియు అసాధారణమైన ఇతర మాధ్యమముల ద్వారాను పరిశుద్ధాత్మ ప్రత్యేక ప్రత్యక్షతను సమకూర్చాడు. ప్రత్యేక ప్రత్యక్షత ప్రాథమికంగా ప్రత్యేకమైన ప్రజలకు లేదా గుంపులకు, నిర్దిష్టంగా దేవుడనుగ్రహించు రక్షణను స్వీకరించినవారికి అనుగ్రహింపబడుతుంది. పాత నిబంధనలో, ప్రత్యేక ప్రత్యక్షత అత్యధికంగా అబ్రాహాము మరియు అతని వంశస్థులకు అనుగ్రహింపబడింది. క్రొత్త నిబంధనలో, సంఘమునకు అనుగ్రహింపబడింది. ఆత్మ సంబంధమైన వరముల వలెనే, ప్రతి ఒక్కరి విశ్వాసములో మార్పు కలుగజేయుటకును మరియు బలముగా కట్టుటకును, ప్రత్యేక ప్రత్యక్షత దేవుని ప్రజలందరి ప్రయోజనము కొరకు ఉద్దేశింపబడింది.

యేసు క్రీస్తు తానే శరీరధారియగుట, పరిశుద్ధాత్మ ఎప్పుడైనా మనకు అనుగ్రహించిన అతి గొప్ప ప్రత్యేక ప్రత్యక్షతయై యుండినది. దేవుని ప్రత్యక్షతలన్నిటి శిఖరాగ్రముగా, హెబ్రీ 1వ అధ్యాయం మన ప్రభువును కీర్తించుచున్నది. నేడు సహితం, ప్రేరేపింపబడిన లేఖనముల ద్వారా, సకల యుగములందలి క్రీస్తు మాటలుగల వాటి ద్వారా, అధికారపూర్వకమైన ప్రవక్తలు మరియు అపొస్తలుల ద్వారా మనకు అందజేయబడిన వాటి ద్వారా, మనలను క్రీస్తు నొద్దకు నడిపించు పనిలో పరిశుద్ధాత్మ కొనసాగుచునే యున్నాడు.

మత్తయి 22:43, మార్కు 12:36, అపొ 1:16, అపొ 4:25, 2 తిమోతి 3:16, 17 వంటి వాక్యభాగాలలో, లేఖనముల గ్రంథకర్త పరిశుద్ధాత్మయై యున్నాడని పేర్కొనబడింది. ఉదాహరణకు, 2 పేతురు 1:20-21లో పేతురు ఇలా వ్రాస్తున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20-21).

అపొస్తలుల యుగము తరువాత నుండి, పరిశుద్ధాత్మ నూతన లేఖనమును యిక ప్రేరేపించలేదు. కాని ఆయన పాత మరియు క్రొత్త నిబంధనలలో సమకూర్చిన ప్రత్యేక ప్రత్యక్షత, ఆయన చిత్తమును ప్రతి యుగములోని క్రైస్తవులకు బయలుపరచుటకు కొనసాగుచునేయున్నది.

మూడవది, సాధారణ ప్రత్యక్షత మరియు ప్రత్యేక ప్రత్యక్షతను సమకూర్చుటతోపాటు, వ్యక్తులను వెలిగిస్తూ, వారికి అంతరంగములో నడిపింపు నిచ్చుట ద్వారా కూడా పరిశుద్ధాత్మ పనిచేయుచుండును.

## వెలిగింపబడుట మరియు అంతరంగ నడిపింపు

> పాత నిబంధన ప్రవక్తలు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడినవారై, దేవుని మూలముగా ప్రవచించారని మనము 2 పేతురు 1:21లో చదువుతున్నాము, గనుక ఆయన ప్రవక్తలలో కలుగజేసిన ప్రేరేపణను మనము గ్రహించులాగున సంఘమునకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ మనలను వెలిగించుననే అంతర్భావమును ఇది సూచిస్తుంది. నూతన ప్రత్యక్షత లేదు, కాని ప్రస్తుతమున్న ప్రత్యక్షతను మనము అర్థం చేసికొనవలసి యున్నట్లయితే, మనము దేవుని ఆత్మ చేత వెలిగింపబడాలి మరియు మనకు శక్తి అనుగ్రహింపబడాలి.
>
> — డా. నాక్స్ ఛేంబ్లిన్

వెలిగింపబడుట అనగా దేవుడనుగ్రహించు జ్ఞానము లేక గ్రహింపుతో కూడిన వరము, అది ప్రాథమికంగా ఎరిగి యుండునదైయున్నది, ముఖ్యముగా మత్తయి 16:17లో పేతురు పొందిన యేసే మెస్సీయ అను జ్ఞానము వంటిది.

అంతరంగ నడిపింపు అనగా దేవుడనుగ్రహించు జ్ఞానము లేక గ్రహింపుతో కూడిన వరము, అది ప్రాథమికంగా ఆవేశ సంబంధమైనది లేక అంతఃకరణ ప్రవృత్తిగలదైయున్నది. దీనిలో మనస్సాక్షి లేక అంతఃకరణము, మరియు మనము ఒక నిర్దిష్టమైన కార్యాచరణ విధానమును చేపట్టవలెనని దేవుడు కోరుతున్నాడనే అవగాహన ఇమిడియున్నవి.

వెలిగింపబడుట మరియు అంతరంగ నడిపింపు బైబిలులో ఒక దాని నుంచి మరొకటి ఎల్లప్పుడు స్పష్టంగా వివేచింపబడవు. తరచుగా, లేఖనము ఈ రెండింటికి సమానంగా వర్తించు రీతిలో తెలియజెప్పుచుండును. ఇందుకు సంబంధించిన వాక్య భాగములను మనము 1 కొరింథీ 2:9-16, ఎఫెసీ 1:17-19, కొలస్సి 1:9-12 మరియు 1 యోహాను 2:27లో చూడనగును. ఉదాహరణకు, ఎఫెసీ 1:17-19లో పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> . . . మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మునుగూర్చి విజ్ఞాపన చేయుచున్నాను (ఎఫెసీ 1:17-19).

ఇచ్చట, పౌలు పరిశుద్ధాత్మను "జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు" అని సంబోధిస్తున్నాడు. వెలిగింపబడుట మరియు అంతరంగ నడిపింపునకు సంబంధించిన వర్గీకరణములనుబట్టి, జ్ఞానమును అంతరంగములోని నడిపింపుగాను, ప్రత్యక్షతను వెలిగింపబడుటగాను పరిగణించు శోధనను మనము ఎదుర్కొనవచ్చు. పౌలు మనస్సులో ఇదే ఉండియుండవచ్చు. మరొక ప్రక్క, ఈ రెండింటి నడుమ ఎటువంటి విచక్షణనైనను స్పష్టంగా చూపించకుండానే, పరిశుద్ధాత్మ యొక్క ఈ రెండు పనులను పౌలు సామూహికంగా ప్రస్తావించుచుండవచ్చు.

> మనము, అందరమును, పరిశుద్ధాత్మ అనుగ్రహించు ప్రకాశము అవసరమైయున్నవారమే ఎందుకనగా, అది లేకుండా మనమందరమును ఆత్మ సంబంధంగా అంధులమే. గబ్బిలాలు భౌతికముగా గ్రుడ్డివైయున్నట్టు, మనము ఆత్మ సంబంధంగా అంధులమైయున్నాము. అనగా, అవి సూర్యుని చూడజాలవు. గనుక, సూర్యుడు తన కాంతి కిరణములను ప్రకాశింపజేయునప్పుడు, అవి పగటి పూట దాగుకొను ఏదో ఒక గుహ యొక్క పైభాగములో తలక్రిందులుగా వ్రేలాడుతుంటాయి. అవి రాత్రివేళ బయటకి వచ్చినప్పుడు మాత్రమే చూడగలవు. అవును, గబ్బిలములు పగటి పూట గ్రుడ్డివైయున్నట్టి స్థితిలో మనమున్నాము. దేవుని వెలుగు ప్రకాశించుచున్నది, కాని ఆత్మ సంబంధమైన మన మేధాశక్తులను పాపము పాడుచేసినందువలన, దేవుడు మరియు ఆయన వాక్యము యొక్క వాస్తవికతను మనము వివేచింపలేకపోతున్నాము. ఎలానైతేనేమి, దేవుడున్నాడనే మసకబారిన జాగృతి మనకుండవచ్చు, కాని లేఖనములలో ఆజ్ఞలు, లేఖనములోని వాగ్దానములు మన కోసమే అని మనము అర్థం చేసుకోము. మనము ఆయనయందు విశ్వాసముంచి నూతన జీవములోనికి ప్రవేశించునట్లు, లేఖనము ప్రభువైన యేసును గూర్చిన నివేదికను మనముందుంచుతుంది. దేవుని వాక్యము మనపై ఎటువంటి ప్రభావమునైనను చూపించలేనంతగా మనము గ్రుడ్డివారమని, చెవిటివారమని, మన హృదయాలు కఠినమయ్యాయని క్రొత్త నిబంధన ఎంతో ఆకర్షణీయంగా వర్ణిస్తుంది. ఆ తరువాత, "అంధకారములో నుండి వెలుగు ప్రకాశించునుగాక అని పిలిచిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసు క్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను" అని క్రొత్త నిబంధన సెలవిస్తుంది మరియు దీనిని నేను 2 కొరింథీ 4వ అధ్యాయము నుండి ఉల్లేఖిస్తున్నాను. పరిశుద్ధాత్మ ప్రకాశము ఇదే, మరియు ఈ ప్రకాశము మనకివ్వబడినప్పుడు, మనము క్రీస్తును ఆత్మ సంబంధంగా చూస్తాము, ఆయన వాస్తవమును గూర్చి వివేచిస్తాము, ఆయన మనలను తన యొద్దకే రమ్మనుచున్నాడని వింటాము, తెలుసుకుంటాము.
>
> — డా. జే.ఐ. పెక్కర్

ప్రకాశము మరియు అంతరంగ నడిపింపు, తన ప్రజలకు ఆయన బయలుపరచిన సత్యములను ప్రబోధించడానికి పరిశుద్ధాత్మ ప్రయోగించు మామూలు మాధ్యములైయున్నవి. ఈ ప్రకారంగా, ఈ పరిచర్య నుంచి మన జీవితాలలో మేలు పొందడానికి మనము చేయగలిగినవికనీసం మూడు విషయాలున్నాయి. మొదటిది, మనము బైబిలును అధ్యయనం చేసినప్పుడు పరిశుద్ధాత్మ తరచుగా మన గ్రహింపునకు సరైన నడిపింపునిస్తాడని తెలిసికొని బైబిలు అధ్యయనమునకు మనలను మనం అంకితం చేసుకొనవచ్చు. రెండవది, ప్రార్ధనలు చేయడానికి, మార్గనిర్దేశనము, జ్ఞానము, గ్రహింపు, మరియు లోబడగల చిత్తము కొరకు ఎడతెరిపి లేకుండా పరిశుద్ధాత్మను వేడుకొనడానికి, మనలను మనము ప్రతిష్టించుకొనవచ్చు. మరియు మూడవది, పరిశుద్ధాత్మ బోధించు సత్యముల ప్రకారం జీవించవలెనని నిర్ధారించుకొని, నీతిమంతముగాను, పరిశుద్ధముగాను జీవించుటకు మనలను మనము సమర్పించుకొనవచ్చు.

## ముగింపు

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చిన ఈ పాఠంలో, మనము పరిశుద్ధాత్మ సిద్ధాంతమును గూర్చి నేర్చుకున్నాము. ఈ విశ్వాస ప్రమాణము మరియు బైబిలు సంబంధమైన ఆధారంగా పరిశుద్ధాత్మ యొక్క దేవత్వమేమైయున్నదో తెలుసుకున్నాము. ఆయన గుణగణముల ప్రకారంగాను మరియు తండ్రికిని, కుమారునికిని మరియు ఆయనకుగల సంబంధం దృష్ట్యాను, ఆయన మూర్తిమత్వమును మనము అన్వేషించాము. ఆయన తన సృజనాత్మకత శక్తితో చేయు కార్యములు, పరిశుద్ధపరచబడుట, కృప మరియు ప్రత్యక్షీకరణమును గూర్చి నేర్చుకున్నాము.

పరిశుద్ధాత్మను గూర్చిన సిద్ధాంతము క్రైస్తవులకు సంపన్నమైన ఊటబావియై యున్నది. అది మనకు త్రిత్వములోని మూడవ పురుషమూర్తిని గూర్చి, ఎల్లవేళలందు సహాయం చేయడానికి మనకు అత్యంత సమీపంగా ఉండువానిని గూర్చి బోధిస్తుంది. దేవునికి ప్రీతికరమగు రీతులలో మనము జీవించాలని మనలను ప్రోత్సహిస్తూ శక్తినొసగు విషయంలో అత్యధిక బాధ్యతగలవాని యొద్దకు అది మనలను నడిపిస్తుంది. ఆయన యందు విశ్వాసముంచు ప్రతి ఒక్కరి ప్రయోజనము నిమిత్తము ఎల్లప్పుడు పనులుచేస్తూ, దేవుడు లోకములో ఎల్లవేళలందు అత్యంత గంభీరముగాను మరియు వ్యక్తిగతంగాను ఐక్యము కలుగజేసికొనుచున్నాడని అది మనకు గొప్ప ఆత్మవిశ్వాసమును పుట్టిస్తుంది.